# తానా పత్రిక

Telugu Association of North America

❖ Volume - 28 ❖ Issue - 5 ❖ February 2021



# We congratulate

# TANA

**on it's**

**Successful completion of**

# 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732

26233 Taft RD, Novi, MI 48374

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

Volume-28 Issue-5

February 2021

*

*Editor*
**Sai Brahmanandam Gorti**
Email: gorthib@gmail.com

*Associate Editors*
**Naveen Vasireddy** (India)
Email: kathanaveen@gmail.com

**Ravi Potluri** (USA)
ravicpotluri@gmail.com

*

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; president@tana.org

*Executive Vice President*
**Anjaiah Chowdary Lavu**
(770)235-2709; evp@tana.org

*Immediate Past President*
**Satish Vemana**
(703) 731-8367

*Secretary*
**Ravi Potluri**
(267) 252-2496; secretary@tana.org

*Treasurer*
**Sateesh Vemuri**
(925) 989-4536; treasurer@tana.org

*Joint Secretary*
**Ashok Babu Kolla**
(270) 293-0003

*Joint Treasurer*
**Venkat Koganti**
(848) 203-2118

*Community Services Coordinator*
**Malli Vemana**
(646) 824-3349

*Cultural Services Coordinator*
**Sunil Pantra**
(248) 469-2349

*Women Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655

*International Coordinator*
**Lakshmi Devineni**
(732) 822-2493


*Sports Coordinator*
**Lokesh Naidu Konidala**
(469) 585-9064

*Councilor-at-large*
**Vinay Kumar Maddineni**
(917) 685-4383

*Chairman, Board of Directors*
**Harish Koya**
(203) 521-6945

*Chairman, Foundation*
**Niranjan Srungavarapu**
(248) 342-6872

*Regional Coordinators*
**Suresh Kakarla**
Appalachian - (919) 370-0136
**Anil. C. Uppalapati**
Capital
**Sambaiah Dodda**
DFW
**Satish Chundru**
Mid-Atlantic - (717) 418-8324
**Vijay Krishna Chilmakur**
Midwest
**Koteswara Rao Kandukuri**
New England; (508) 287-5283
**Raja Kasukurthi**
New Jersey; (201) 270-8648
**Sumanth Ramsetti**
New York; (917) 399-0459
**Kiran Duggirala**
North; (732) 781-8102
**Saivinodh Thotakura**
North Central; (502) 418-2979
**Devendra R Lavu**
North West; (503) 780-7318
**Rajanikanth Kakarla**
Northern CA; (510) 509-8748
**Srinivasa R. Yalavarthi**
Ohio Valley; (732) 983-7841
**Naveen Kalagara**
Rocky Mountains; (480) 652-4455
**Sridhar Talluri**
South Central
**Kiran Gogineni**
South East; (347) 307-4457
**Murali Talluri**
South West; (512) 917-8686
**Suresh C. Kandepu**
Southern CA; (714) 623-9852




*Vinicunca*
*The Rainbow Mountain of Peru*


తానా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం 14



దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ 20





విద్యార్థులకు ఉపకార వేతనాలు 16



తానా ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ 22

వెల్చేరు నారాయణరావుకు సాహిత్య అకాడెమి ఫెలోషిప్ 25



వంశీ పాలమారిన జ్ఞాపకాలు వొకానొకప్పు బంగారుకాలం 48




## ఇంకా...


| | | |
|---|---|---|
| Editorial | ... | 05 |
| President Message | ... | 07 |
| TANA Executive Committee | ... | 08 |
| TANA Regional Coordinators | ... | 09 |
| TANA Board of Directors | ... | 10 |
| TANA Foundation | ... | 11 |
| TANA Foundation Donation Form | ... | 12 |
| TANA Foundation Chairman Message | ... | 13 |
| విద్యార్థికి తానా చేయూత | ... | 18 |
| Covid Relief Donation | ... | 18 |
| TANA NW: Portland Events | ... | 24 |
| కథ - కేరాఫ్ బావర్చి - చరణ్ పరిమి | ... | 30 |
| తానా నవలల పోటీ-2021 ప్రకటన | ... | 37 |
| మంచి పుస్తకం-తానా బాలల సాహిత్య రచనల పోటీ ప్రకటన | ... | 38 |
| **Story:** Follow the Money - *Deetya Thogarucheeti* | ... | 40 |
| **Poem:** A Mother's Kiss - *Prardhana Madiraju* | ... | 46 |
| కరోనా హుష్... టాలీవుడ్ బాక్సాఫీస్‌కి జోష్ - శ్రీ అట్లూరి & జలపతి | ... | 56 |
| కొసరిపాటల కొసరాజు - చంద్రహాస్ | ... | 60 |



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ అందరికీ అభినందనలు!

సరిగ్గా ఏడాది క్రితం కరోనా ప్రపంచాన్ని నాలుగ్గోడల మధ్యా కట్టడి చేసేసింది. బయటపడే ఆశ చిగురిస్తున్నా, పూర్తి భరోసా ఇంకా రాలేదు.

వ్యాక్సిన్ రావడం శుభారంభం.

సాహిత్యం చూపించు; మీ సంస్కృతిని వెతుకుతాను - అన్నదొక నానుడి.

వేల మైళ్లు దాటి వలస వచ్చినా మనతో వచ్చేది భాషా, అలవాట్లూ. వలసదారుల గుర్తింపు కూడా అదే.

భారతదేశంలో కేంద్ర సాహిత్య అకాడమీ ఏటా వివిధ రచయితలకీ అన్ని భాషల్లో అవార్డులు ఇస్తుంది.

*Honarary Fellowship* అని ఒక అరుదైన అవార్డు కూడా వుంది. ఇది ముఖ్యంగా వేరే దేశస్థులకి ఇస్తారు. అది అందుకున్న మనకి తెలుసున్న వ్యక్తి, వి.ఎస్. నౌపాల్.

ఈ నెలలో భారత కేంద్ర సాహిత్య అకాడమీ ఆ అరుదైన విశిష్ట పురస్కారాన్ని అమెరికన్ పౌరసత్వం గల ఒక భారతీయుడికి అదీ తెలుగువ్యక్తికి ఇచ్చింది.

ఆయన- శ్రీ వెల్చేరు నారాయణరావు. విస్కాన్సిన్ యూనివర్శిటీలో ఆయన విశ్రాంత అచార్యులు.

తెలుగువారందరూ గర్వపడే సందర్భమిది. వారికి అభినందనలు.

ఈ సంచికలో శ్రీ వెల్చేరు రచనల మీద వ్యాసం చదవండి.

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం

# Vadilal

Ice creams

## రుచికరమైన అనుభూతి

Relish the most authentic Indian treats from Vadilal,
a brand with a 100-year-old legacy of
serving goodness and happiness.




Made From 100% Milk

NO EGGS.
NO PRESERVATIVES.
NO ARTIFICIAL FLAVORS.



**JAYASEKHAR TALLURI**
***President***

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, కార్యకర్తలకీ అందరికీ నమస్కారం!

మాతృభాషా దినోత్సవ సందర్భంగా ఫిబ్రవరి 21వ తేదీన తానా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. మన భారతదేశ ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్యనాయుడు ఈ సభలో పాల్గొనడం ప్రత్యేక విశేషం.

ఈ సందర్భంగా తానా సాహిత్యాభిలాషనీ, తానా చేపట్టిన అనేక సేవాకార్యక్రమాలని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అనేక దేశాల ప్రముఖులు పాల్గొని విజయవంతం చేశారు.

తెలుగుభాషా, సాహిత్యాల వైభవాన్ని మరోసారి గుర్తుచేసుకుంటూ ఏప్రిల్ నెలలో ఉగాది సందర్భంగా తెలుగు మహాకవి సమ్మేళనంలో ఇరవైయొక్క దేశాల నుండి, 21 గంటలపాటు కవితాగానం నిర్వహిస్తూ కార్యక్రమం చేయాలని సంకల్పించాము. ఎంతోమంది తెలుగు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

భారత కేంద్ర సాహిత్య అకాడెమివారి గౌరవ ఫెలోషిప్ ఈసారి మన తెలుగువారైన శ్రీ వెల్చేరు నారాయణ రావుగారికి రావడం మనందరికీ గర్వకారణం. ఆయన అమెరికాలోని విస్కాన్సిన్, ఎమొరి యూనివర్శిటీలలో ఉపన్యాసకులుగా పనిచేశారు. 2007 తానా మహాసభలలో వీరిని జీవనసాఫల్య పురస్కారంతో తానా గౌరవించింది. వీరికి తానా తరపున అభినందనలు.

ప్రతి రెండేళ్లకీ ఒకసారి తానా కార్యవర్గ సభ్యుల ఎన్నికలు జరుగుతాయి. ఎప్పటిలాగనే ఈసారి కూడా పారదర్శకంగా ఎన్నికలు జరుగుతాయని హామీ ఇస్తున్నాము. ఎటువంటి లోపాలూ జరగకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి తానా బోర్డు సభ్యులూ, కార్యవర్గం కృషి చేస్తున్నాయి.

ఈ ఎన్నికల సందర్భంగా అందరికీ నాదొక చిన్న మనవి. ఎన్నికలలో వివిధ స్థానాలకి పోటీ చేసేవారందరూ తమ ప్రత్యర్థులని గౌరవిస్తూ హుందాగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని నా విన్నపం.

తానా కీర్తి ప్రతిష్టలని నిలిపేలా అందరూ ఈ ఎన్నికల్లో పాల్గొంటారని ఆశిస్తున్నాను.

**ఎవరు గెలిచారన్నది ముఖ్యం కాదు. తానా గౌరవమే మన ప్రధాన లక్ష్యం!**

ఆ దృక్పథంతో ఈ ఎన్నికలు జరగాలన్నది నా సంకల్పం!

మీ
**జయ్ తాళ్లూరి**

# TANA EXECUTIVE COMMITTEE - 2019-2021



**Jayasekhar Talluri**
*President*



**Anjaiah Chowdary Lavu**
*Executive Vice President*



**Satish Vemana**
*Past President*



**Ravi Potluri**
*Secretary*



**Sateesh Vemuri**
*Treasurer*



**Ashok Babu Kolla**
*Joint Secretary*



**Venkat Koganti**
*Joint Treasurer*



**Malli Vemana**
*Cummunity Services Coordinator*



**Sunil Pantra**
*Cultural Services Coordinator*



**Sirisha Tunuguntla**
*Women Services Coordinator*



**Lakshmi Devineni**
*International Coordinator*



**Lokesh Naidu Konidala**
*Sports Coordinator*



**Vinay Kumar Maddineni**
*Councilor-at-large*



**Harish Koya**
*Chairman*
*Board of Directors*




**Niranjan Srungavarapu**
*Chairman*
*TANA Foundation*

# REGIONAL COORDINATORS



**Suresh Kakarla**
*Appalachian*



**Anil. C. Uppalapati**
*Capital*



**Sambaiah Dodda**
*DFW*



**Satish Chundru**
*Mid-Atlantic*



**Vijay Krishna Chilmakur**
*Midwest*




**Koteswara Rao Kandukuri**
*New England*



**Raja Kasukurthi**
*New Jersey*



**Sumanth Ramsetti**
*New York*



**Kiran Duggirala**
*North*



**Saivinodh Thotakura**
*North Central*



**Devendra R Lavu**
*North West*



**Rajanikanth Kakarla**
*Northern CA*



**Srinivasa R. Yalavarthi**
*Ohio Valley*



**Naveen Kalagara**
*Rocky Mountains*



**Kiran Gogineni**
*South East*



**Sridhar Talluri**
*South Central*



**Murali Talluri**
*South West*



**Suresh C. Kandepu**
*Southern CA*

# TANA BOARD OF DIRECTORS - 2019-2021



**Harish Koya**
*Chairman*



**Murali Vennam**
*Secretary*



**Jagadish Prabhala**
*Treasurer*



**Dr. Hanumaiah Bandla**
*Director*



**Srinivas Lavu**
*Director*



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*President*



**Satish Vemana**
*Ex Officio Member*
*Past President*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Executive Vice President*



**Ravi Potluri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Sateesh Vemuri**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*



**Ravi Mandalapu**
*Ex-Officio Member*
*Secretary, TANA Foundation*



**Sasikanth Vallepalli**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2019-2021



**Niranjan Srungavarapu**
*Chairman*


**Ravi Mandalapu**
*Secretary*


**Sasikanth Vallepalli**
*Treasurer*


**Hema C Kanuru**
*Joint Secretary*


**Ramakanth Koya**
*Trustee*


**Ravi Samineni**
*Trustee*


**Bhakta Balla**
*Trustee*


**Srinivas Chand Gorrepati**
*Trustee*


**Sivaram Yarlagadda**
*Trustee*


**Viswanatha Nayunipati**
*Trustee*


**Rao Yalamanchili**
*Trustee*


**Venkata R Yarlagadda**
*Trustee*


**Srikanth Polavarapu**
*Trustee*


**Suresh Puttagunta**
*Trustee*


**Jayasekhar Talluri**
*Ex-Officio, President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

---

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**

**Treasurer**

26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

PRESTIGIOUS GATED COMMUNITY BY
INDU INFRA PROJECTS

# IN KURNOOL, A.P.

# NRI VILLAS



## AMENITIES

- Entrance Arch with Gate.
- 24 hours security.
- Solar fencing.
- CC cameras surveillance covering entire site.
- Intercom facility from security gate to all Villas.
- Landscaped streets with avenue plantation.
- Children's park with Tot lot.
- Underground drainage.
- Underground electrical cables with street lighting.
- Walking track with Cobble stone paving.




Club House with Smimming Pool



Childrens Play Area



Well developed Graden




Yoga& Gym Hall

Member
CREDAI

INDU INFRA PROJECTS
Creating Great Places to Live

**INDU INFRA PROJECTS**
H.No. 87/1165. Nagireddy Revenue Colony,
Beside HDFC Bank, Nandyal Road, Kurnool.
Tel: **9393359907, 9949077633, 9848618949**
www.induprojects.net

# తానా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



*అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సంధర్భంగా, ఫిబ్రవరి 21 న తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వహించిన 'తల్లి భాష తెలుగు మన శ్వాస' అనే అంతర్జాల కార్యక్రమంలో ప్రసంగించిన భారత ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారు.*

*తెలుగు సాహితీ వైభవాన్ని ప్రపంచానికి ఘనంగా చాటుదాం - ఉపరాష్ట్రపతి*

*విదేశాల్లో ఉన్న తెలుగువారు, మన సాహిత్యాన్ని ప్రపంచంలోని అన్ని భాషల్లోకి అనువదించే ప్రయత్నం చేయాలి*

*తెలుగు కావ్యాల గురించి ఈతరం పిల్లలకు అవగాహన పెరిగే విధంగా పుస్తకాలు రావాలి*

*భాషను సాంకేతికతతో అనుసంధానం చేసే ప్రయత్నాలను ముమ్మరం చేయాలి*

*తెలుగు భాష, సంస్కృతులను భావి ప్రవాసాంధ్రులకు అందజేసేందుకు తానా చేస్తున్న కృషి అభినందనీయం*

తెలుగు సాహితీవైభవాన్ని, సంస్కృతిని ప్రపంచ వేదిక పై ఘనంగా చాటేందుకు తెలుగు సాహిత్యాన్ని ప్రపంచభాషల్లోకి అనువదించే ప్రయత్నం చేయాలని వివిధ దేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రులకు గౌరవ ఉప రాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు పిలుపు నిచ్చారు. ఏ భాషైనా విశ్వవ్యాపితం కావడానికి, పరి పుష్టి చెందడానికి అనువాదాలు ఎంతో అవసరమన్న ఆయన, ఇతర భాషా సాహిత్యాలు మన తెలుగులోకి అనువాదం అయినంతగా, మన తెలుగు సాహిత్యం ఇతర భాషల్లోకి అనువాదం కావడంలేదని, ఈ విషయంలో ప్రభుత్వాలతో పాటు, తెలుగువారంతా చొరవ తీసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు.

గత 44 సంవత్సరాలుగా ఉత్తర అమెరికాలో తెలుగుభాష, సంస్కృతి, సంప్రదాయ పరిరక్షణ కోసం పాటుపడుతూ, వాటిని ప్రవాసాంధ్ర భావితరానికి అందించే క్రమంలో అహరహం కృషి చేస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘానికి, తానా ప్రపంచ సాహితీ వేదిక ద్వారా ప్రతినెలా వినూత్న కార్యక్రమాలు నిర్వ హిస్తున్న, సాహిత్యవేదిక నిర్వాహకులు, తానా పూర్వా ధ్యక్షులు డా॥ తోటకూర ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

విశ్వంలోని విభిన్న సంస్కృతుల వైవిధ్యాన్ని, మాతృభాషల వైభవాన్ని ఘనంగా చాటుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీని

ఐక్యరాజ్యసమితి 'అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం'గా ప్రకటించిందన్న ఉపరాష్ట్రపతి, ఎన్నో భాషలు అంతరించే దశలో ఉన్నాయని, ప్రస్తుతం చాలామంది తెలుగువారు తమ భాషను మాట్లాడలేక పోతున్నారని, ఈ నేపథ్యంలో 30 ఏళ్ల తర్వాత భాష పరిస్థితి ఏమిటని ఆలోచిస్తే ఆందోళన కలుగుతోందని తెలిపారు. ఈ పరిస్థితి మారాలంటే మొదట ప్రాథమిక విద్యాభ్యాసం, పరిపాలన భాష, న్యాయ స్థానాల భాష, శాస్త్ర సాంకేతిక విద్య మాతృభాషలోకి మారాలని, అన్నింటికీ మించి కుటుంబసభ్యులతో మాతృభాషలో మాట్లాడుకోవాలని సూచించారు. మొదటి మార్పు ప్రజలతో మొదలుకావాలని ఆకాంక్షించారు.

శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందే క్రమంలో, మనకు తెలియకుండానే మనం చేస్తున్న పొరపాటు మాతృభాషను విస్మరించడమన్న ఉపరాష్ట్రపతి, భాషా పరిరక్షణ, భాషా వ్యాప్తి ప్రజా ఉద్యమంగా రూపు దాల్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా విదేశాల్లో ఉన్న తెలుగు వారు, తెలుగు సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేసేందుకు నడుం బిగించాలని సూచించారు. తెలుగు వారికి పద్యం, సామెతలు వంటి విశేషమైన భాషా సంపద ఉందని, తెలుగు పంచ మహాకావ్యాలను ముందు తరాలకు అర్థమయ్యేలా సరళమైన భాషలో అందించాలని సూచించారు.

ప్రస్తుతం ప్రపంచమంతా అంతర్జాలంతో కలిసి పరిగెడుతోందన్న ఉపరాష్ట్రపతి, భాషను, సాంకేతికతతో అనుసంధానించే ప్రయత్నాలు మరింత ముమ్మరం చేయాలని, ఈ దిశగా భాషావేత్తలు, భాషాభిమానులు, సాంకేతిక నిపుణులు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే కంప్యూటర్లో తెలుగుభాష వాడకం, లిపి సృష్టి లాంటి విషయాల్లో చెప్పుకోదగిన కృషి జరిగిందని, ఈ మార్గంలో మరిన్ని వినూత్న ఆవిష్కరణల దిశగా సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తానా పూర్వ అధ్యక్షులు డా॥ ప్రసాద్ తోటకూర, తానా అధ్యక్షులు జయశేఖర్ తాళ్లూరి, సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్, ప్రసిద్ధ కవి డా॥ అద్దంకి శ్రీనివాస్, అవధాని గన్నవరం లలిత ఆదిత్య, గుమ్మడి గోపాలకృష్ణ, కడప స్వాతి, విష్ణుభట్ల కార్తీక్, అద్దంకి వనీజతో పాటు పలువురు భాషాభిమానులు పాల్గొన్నారు.

ఈ క్రింది పేర్కొన్న అతిధులు వివిధ అంశాలపై ప్రసంగించారు:

డా. ఈమని శివనాగిరెడ్డి స్థపతి, చరిత్ర పరిశోధకులు, బహుగ్రంధ రచయిత, విజయవాడ కల్చరల్ సెంటర్ కార్యనిర్వహణాధికారి- 'తెలుగుభాష పరిణామక్రమం శిలాశాసనాల సాక్షిగా', అనే అంశం పై, ఆచార్య శ్రీ గణేష్ తొట్టెంపూడి భాషాశాస్త్ర, సాంకేతిక నిపుణులు, ఎస్.ఆర్.హెచ్ విశ్వవిద్యాలయం, జర్మనీ- 'జర్మనీ దేశంలో ప్రజలు వారి మాతృభాషకిచ్చే ప్రాధాన్యత' అనే అంశంపై, డా. అద్దంకి శ్రీనివాస్, ప్రసిద్ధ కవి, రచయిత, రాష్ట్రపతి పురస్కార గ్రహీత- 'తెలుగు సాహిత్యం దశ-దిశ' అనే అంశంపై, ప్రవాసాంధ్ర యువ అవధాని గన్నవరం లలిత ఆదిత్య- 'తెలుగుభాష నేర్చుకోవలసిన ఆవశ్యకత' అనే అంశాల పై ప్రసంగించారు.

ఈ క్రింది పేర్కొన్న భాషాభిమాన గాయనీ గాయకులు తెలుగుభాషా వైభవంపై పద్యాలు, పాటలు పాడి అందరినీ అలరించారు.

సున్నపురాళ్ల సాయి కిరణ్ (అనంతపురం), షేక్ షహీద్ (ఆదిలాబాద్), విష్ణుభట్ల ప్రహర్షిత, (హైదరాబాద్), ఏలూరు యంగన్న కవి (అనంతపురం), నూకతోటి శరత్‌బాబు (ఒంగోలు), బి.టి. నాగేంద్ర (అనంతపురం), చంద్రా నాయక్ (విజయవాడ), బండ వెంకన్న (మహబూబాబాద్), కుంచెపు అంజి (అనంతపురం), కృషిత నందమూరి (పెన్సిల్వే నియా), ధీరజ్ యలమంచి (పెన్సిల్వేనియా), శ్రీ జరుగుల (న్యూ జెర్సీ), పాలవలస రఘు (విజయనగరం), బి. యశోద (పార్వతీపురం), రామమనోజ్ కుమార్ (విజయనగరం).

ఈ కార్యక్రమం మొత్తాన్ని అత్యంత ఆసక్తిదాయకంగా నిర్వహించిన తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా॥ ప్రసాద్ తోటకూర ఈ సభను విజయవంతం చేయడంలో తోడ్పడ్డ వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.




# విద్యార్థులకు ఉపకార వేతనాలు




కరోనా వైరస్ తీవ్రత వలన తల్లితండ్రులు ఉపాధి కోల్పోయి విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడుతుండటంతో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) కార్యదర్శి పొట్లూరి రవి సహకారంతో జనవరి 21న కర్నూలుకు చెందిన ఐదుగురు విద్యార్థినులు బి. గీత, వై. జోషిత ప్రకాశిని, బి. మమత, వై లక్ష్మి లిఖిత, బి. గాయత్రిలకు 50,000 రూపాయల ఉపకార వేతనాలు కర్నూలు డిఎస్పీ కె.వి. మహేష్ ద్వారా అందించారు.







ఈ సందర్భంగా డిఎస్పీ కె.వి. మహేష్ మాట్లాడుతూ తానా తరపున చేపడుతోన్న వివిధ కార్యక్రమాలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని విద్యార్థులకు సహాయం అందిస్తున్న రవి పొట్లూరిని అభినందించారు.

కర్నూలు ఎన్నారై ఫౌండేషన్  కోఆర్డినేటర్ ముప్పా రాజశేఖర్ మాట్లాడుతూ తానా కార్యదర్శి పొట్లూరి రవి తన సొంత నిధులతో, మిత్రుల ద్వారా గత మూడు నెలలలో వందమందికి పైగా విద్యార్థు లకు ఉపకార వేతనాలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తానా రూపొందించిన 2021 నూతన సంవత్సర క్యాలెండర్లను డిఎస్పీ కె.వి. మహేష్ ఆవిష్కరించారు. కర్నూలు ఎన్నారై ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సందడి మధు, మీనాక్షి నాయుడు, అమిత్ జంపాల, విద్యార్థుల తండ్రులు పాల్గొన్నారు. ❁



# విద్యార్థికి తానా చేయూత



తానా ఫౌండేషన్ చేయూత కార్యక్రమంలో భాగంగా తానా కార్యదర్శి పొట్లూరి రవి, కమిటీ ఛైర్ సురేంద్ర అడుసుమల్లి సహకారంతో ఫిబ్రవరి 16న కర్నూలుకి చెందిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న డి. అఖిలసాయికి ఉపకారవేతనం అందించారు. ఈ సందర్భంగా ముప్పా రాజశేఖర్ మాట్లాడుతూ తానా తరపున చేపడుతోన్న వివిధ కార్యక్రమాలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని విద్యార్థులకు సహాయం అందిస్తున్న రవి పొట్లూరిని అభినందించారు. కర్నూలు ఎన్నారై ఫౌండేషన్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో సందడి మధు తదితరులు పాల్గొన్నారు.

# COVID Relief Donation to Paatabattalavaaru

'Paatabattalavaaru' is a community, who make their livelihood by selling balloons and toys in fairs and festivals in India. This innocent tribe does not know of any other ways to earn. They lost their livelihood because of pandemic and have been living in debt since a year.

Rice bags have been donated on behalf of Telugu Association of North America to each of these 20 families to get them some relief from the significant loss they suffered during the pandemic.

Thanks a lot Reddy Raja Gopala Naidu of Abhimani Charitable Trust for planning and carrying on this donation.

Thank you TANA Foundation Chairman Niranjan Srungavarapu for always encouraging. Thank you President Jay Talluri garu, Executive Vice President Anjaiah Chowdary Lavu, Women Services Coordinator, Tunuguntla Sirisha, International Services Coordinator Laxmi Devineni for your encouragement and support.

Financial support for this donation is provided by TANA Committee Member Bindu Tadivaka.

CURIE LEARNING

*learning with the leader ...*

# WE ARE LOOKING

## for FRANCHISEE PARTNERS



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

**OTHER LOCATIONS**

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

**To know more about franchisee opportunity write to :**

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**

# ఖమ్మం, కృష్ణా జిల్లాలలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ




ఆదరణకి నోచుకోక సమాజంలో అనేక ఇబ్బందులకు గురవుతున్న దివ్యాంగుల జీవితాలలో ఆశా జ్యోతిని వెలిగించుటకు కలలను సాకారం చేసేందుకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) యొక్క 'ఆదరణ కార్యక్రమం'లో భాగంగా, తానా ఫౌండేషన్ సారథ్యంలో జయశేఖర్ తాళ్లూరి, నిరంజన్ శృంగవరపు, రవి సామినేనిల పర్యవేక్షణలో సామినేని వెజ్జయ్య మెమోరియల్-సామినేని ఫౌండేషన్, ఓహియో వ్యాలి రీజనల్ కో-ఆర్డినేటర్ శ్రీని యలవర్తి సహకారంతో 18 జనవరి 2021న ఖమ్మం, జయలక్ష్మీపురం, ముష్టికుంట్ల, గొల్లపూడి, సొబ్బాల, విస్సన్నపేట (కృష్ణా జిల్లా) గ్రామాలలో 16 మంది దివ్యాంగులకు ఆరు లక్షల రూపాయల విలువైన బ్యాటరీ ట్రై సైకిళ్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అతిథి సామినేని నాగేశ్వరరావు, వెంకన్న గద్దె మాట్లాడుతూ ప్రవాస భారతీయులు చేస్తున్న సేవా కార్యక్రమాలను మన:స్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి సామినేని నాగేశ్వరరావు,










బండి నాగేశ్వరరావు, రాంబాబు పంగులూరి (మాజీ సర్పంచ్, సొబ్బాల, వెంకన్న గద్దె (మాజీ ఎంపిపి, తిరువూరు), శేషగిరిరావు యలవర్తి, విజయకుమారి గడిపర్తి, తిరుమలరావు పొట్లూరి (మాజీ తహశీల్దారు), కంసాని, ఇతర సభ్యులు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తానా ఆధ్వర్యంలో కుట్టు మిషిన్ల పంపిణి






గొల్లపూడి గ్రామం, ఖమ్మం జిల్లాలలో తానా ఆధ్వర్యంలో 15 మంది నిరుపేద మహిళలకు కుట్టు మిషిన్లు సామినేని నాగేశ్వరరావు అందచేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తానా సేవలను కొనియడారు.



www.digitaltimes.co

# What's Next For You?




**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner | facebook for business | Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
+91 98480 16666 +1 424-253-0800




# TANA-NW, Portland Event in January

TANA NW volunteers provided pizza meals to homeless at Salvation Army, Portland on Jan 30th, 2021, Saturday. Thanks to our sponsors, Sailaja and Dev Lavu for their generosity. Thank you, Padma Bhogavalli, Rajendra Pendurthy and Regional coordinator, dev Lavu for coordinating the event.





# TANA NW: Portland Events for February




TANA-NW Portland volunteers distributed Pizza meals at homeless shelter in Portland. Thanks to our sponsors- kalaiarasi and Bala kopparthi for February 6th sponsorship, Indirà and Sarath Thaduri for February 8th dinner, Gowri konduri and family on February 14th dinner, Divya Seepana and Eswar pudi for February 15th lunch. Thanks for being so generous towards the homeless people. Special thanks to our regional coordinator, Dev Lavu, Padma Bhogavalli and Rajendra Pendurthy for coordinating this event.



# వెల్చేరు నారాయణరావుకు అత్యున్నత సాహిత్య పురస్కారం

## సాహిత్య అకాడెమి గౌరవ ఫెలోషిప్

2007 తానా మహాసభల సందర్భంగా శ్రీ వెల్చేరు నారాయణరావుగారిని తానా 'జీవన సాఫల్య పురస్కారం' తో గౌరవించింది.

కేంద్ర సాహిత్య అకాడెమి గౌరవ ఫెలోషిప్‌కు ఎంపికైన నారాయణరావు గారికి తానా అభినందనలు తెలియజేస్తోంది.



ప్రముఖ రచయిత, విమర్శకుడు, అనువాదకుడు, సాహితీవేత్త వేల్చేరు నారాయణరావు కేంద్ర సాహిత్య అకాడమి వారి గౌరవ ఫెలోషిప్‌కి ఎంపికయ్యారు. ఇది కేంద్ర సాహిత్య అకాడమీ ఇచ్చే అత్యున్నత గౌరవ పురస్కారం. తెలుగు సాహిత్యం, దక్షిణ భారత సాహిత్యచరిత్ర, అనువాద రంగాలకు చేసిన సేవలకు గుర్తింపుగా నారాయణరావును దీనికి ఎంపిక చేశారు. మనదేశ సాహిత్యరంగంలో అరుదైన గౌరవానికి ఎంపికైన 14వ వ్యక్తిగా, తొలి భారతీయ మూలాలున్న రచయితగా ఆయన ఈ గుర్తింపు పొందారు. లోగడ ప్రముఖ రచయితలు వీఎస్ నైపాల్, ప్రొఫెసర్ డేనియల్ హెచ్ హెచ్ ఇంగాల్స్, సెనెగల్ అధ్యక్షుడు సెంఘూ తదితరులు ఈ అత్యున్నత సాహితీ గౌరవాన్ని దక్కించుకున్నారు. తెలుగుభాషని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన సమకాలీన సాహితీవేత్తల్లో వెల్చేరు ప్రముఖులు. హిబ్రూ యూనివర్శిటీ ఆఫ్ జెరూసలెంలోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్‌డ్ స్టడీస్, యూనివర్సిటీ ఆఫ్ మ్యాడిసన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్‌లో ఫెలోగా ఉన్నారు. అనువాద విభాగంలో ఆయన లోగడ ఏకే రామానుజన్ ప్రైజ్, రాధాకృష్ణన్ స్మారక అవార్డును అందుకున్నారు. ప్రసిద్ధ తెలుగు కావ్యాలను, అన్నమయ్య, క్షేత్రయ్య సాహిత్యాలను ఆంగ్లంలోకి అనువదించారు. గురజాడ అప్పారావు ప్రఖ్యాత రచన కన్యాశుల్కాన్ని గాల్స్ ఫర్ సేల్ పేరుతో ఆంగ్లంలోకి తర్జుమా చేశారు. 1600–1800 మధ్యకాలంలోని దక్షిణ భారత చరిత్రను 'టెక్చర్స్ ఆఫ్ టైమ్', అన్నమయ్య పదాలను 'గాడ్ ఆన్ ద హిల్' పేరుతో, పాల్కురికి సోమన బసవ పురాణాన్ని శివాస్ వారియర్స్ పేరుతో ఆంగ్లంలోకి అనువదించారు. ద పొయెట్ హూ మేడ్ గాడ్స్ అండ్ కింగ్స్ పేరుతో శ్రీనాథుడి గురించి పాశ్చాత్య ప్రపంచానికి చాటిచెప్పారు.

అమెరికాలో మాడిసన్, విస్కాన్సిన్ యూనివర్శిటీలో తెలుగు ఆచార్యుడిగా సేవలందిస్తూ ప్రబంధాలు, కావ్యాలు, శతకాలు, పదసాహిత్యాన్ని ఆంగ్లంలోకి తర్జుమా చేసి తెలుగు ఔన్నత్యాన్ని చాటారు. తెలుగు సాహిత్యాన్ని విదేశీయులకు పరిచయం చేస్తూ మాతృభాష కీర్తిని ఖండాంతరాలకు వ్యాపింపజేసి, మన సాహిత్యపు గొప్పదనాన్ని తెలియజేశారు.

ప్రస్తుతం ఏలూరు దగ్గరలోని కొప్పాకలోనే నివసిస్తున్నారు.



❖ వేలూరి వేంకటేశ్వర రావు

# నారాయణరావుగారి గురించి నాలుగు మాటలు

*తానావారు 2007లో శ్రీ వెల్చేరు నారాయణరావుగారికి 'లైఫ్‌టైమ్ అఛీవ్‌మెంట్' ఇచ్చిన సందర్భంగా తెలుగునాడి సంపాదకులు జంపాల చౌదరిగారి ప్రేరణతో ఆ పత్రికకి రాసిన సంక్షిప్త వ్యాసానికి మూలంగా ఈ వ్యాసం 'ఈమాట' అంతర్జాల పత్రికలో జులై 2007లో ప్రచురితమైంది.*

వాస్తవం చాలారూపాలలో ఉంటుంది;కాని కాల్పనిక కథకి ఒక రూపమే ఉంటుంది' అని నారాయణరావు గారు తిరుపతిలో మే నెలలో మండుటెండలో గంగమ్మ జాతర ఊరేగింపు చూస్తున్న డేవిడ్ షూల్‌మన్ (David Shulman)తో అన్నప్పుడు, షూల్‌మన్‌కి ఈ మాటలు అనిశ్చితమైన మిణుగురుపురుగుల కాంతిలా అంతు పట్టకపోయి ఉండాలి. ఈ మాటలు అంత తేలికగా ఊహకందే మాటలు కావు. మొట్టమొదటిసారి నేను ఈ వాక్యం విన్నప్పుడు, నారాయణరావు మేష్టారు ముందరి కాళ్లకి బంధం వేస్తున్నారా అని అనిపించింది.

వాల్టర్ ర్యాలీ (Walter Raleigh)ని ఇంగ్లండులో జైలులో పడేసినపవిడు అతను తీరిగ్గా జైలులో కూచొని ప్రపంచ చరిత్ర రాద్దామనుకున్నాడు. ఒకరోజున జైలు బయట కొట్లాట చూశాడు. వార్డెన్‌ని అడిగాడు, ఏమిటీ అని. అతనొక కథ చెప్పాడు. తనతో జైలులో ఉన్న ఖైదీలని అడిగాడు, వాస్తవం తెలుసుకోడానికి! ఒక్కక్కడూ ఒక్కక్క కథ చెప్పాడు, ఈ కొట్లాట గురించి. అంతే! ప్రపంచ చరిత్ర రాయడం మానుకున్నాడని కథ! కారణం? తాను కళ్లారా చూశాననుకున్నదే రకరకాల వ్యాఖ్యానాలతో వస్తే, తను ఎరగని విషయాలు నిశ్చయంగా ఎలా రాయగలడు?

'భక్తి సాహిత్యంలో కవి చెప్పేది సగం మాత్రమే; మిగిలిన సగం పాఠకులు పూరిస్తారు, ఇది భక్తి సాహిత్యానికి ఉన్న ఒక స్పష్టమైన లక్షణం,' అని నారాయణరావు గారు జార్జ్ హార్ట్ (George Hart)తో అన్నప్పుడు, హార్ట్‌గారిని ఈ వాక్యం మరుగుటద్దంలా, గాలిలో దీపంలా చంచలంగా కలవరపెట్టి ఉండాలి. తదుపరి ఈ వాక్యం ఆయనకి భారతీయ ప్రాచీన సాహిత్యంలో మూలరూపాలపై పరిశోధనా వ్యాసానికి నాంది అయింది.

వెండీ డానిగర్ (Wendy Doniger)కి నారాయణరావుగారు రంభా నలకూబరుల కథ ఒక ఆరితేరిన పౌరాణికుడిలా చెప్పి ఉండాలి. డానిగర్‌కి అలలు అలలుగా, ఈ కథ కళ్లకు కట్టినట్టు ఉండి ఉండాలి, కపటవేషధారుల లక్షణాలపై, గుర్తింపుపై పరిశోధనా వ్యాసం రాస్తున్నప్పుడు!

'సురవీధీ లిఖితాక్షరంబుల్' ఆకాశంలో రాయబడ్డ అక్షరాలు అన్నాడు ధూర్జటి, కాళహస్తీశ్వర శతకంలో. అంటే కనిపించినట్టే కనిపించి మాయమైపోతాయన్న ధోరణిలో! భావం బహు గట్టిది, క్లిష్టమైనది కాదు; సృజన అంతకన్నా బలమైనది; క్షణభంగురమైన నిలకడలేని మాటలు ఈ భావాలని, ఈ సృజననీ కట్టి


పట్టలేవు అని నారాయణరావుగారితో పరిచయం ఉన్నవాళ్లకి తెలిసిన విషయం.


శ్రీకాకుళం జిల్లాలోలో చిన్న పల్లెటూరు అంబఖండి నుంచి ఉత్తర అమెరికాలో మేడిసన్‌కి తెలుగు సంస్కృతీచరిత్రలో ప్రధాన ఆచార్యుడిగా వచ్చిన నారాయణరావుగారి జీవితకథ విచిత్రంగాను, గజిబిజిగానూ (chaotic) కనిపిస్తుంది.

పదకొండవ ఏడు వచ్చేవరకూ, తండ్రిగారి దగ్గిర ప్రాచీన కవిత్వం వినడం, అగ్రకులంకాని ఒక వ్యవసాయదారుడి దగ్గిర అమరకోశం నేర్చుకోవడం, స్త్రీల దగ్గిర నుంచి జాతీయాలు, పాటలు నేర్చుకోవడం. అంబఖండి నుంచి ఏలూరు రావడం, అక్కడ హైస్కూలు, కాలేజీ. నారాయణరావుగారు రాజకీయంగా, సాహితీ పరంగా, ఎదిగింది ఏలూరనే చెప్పచ్చు.

పెన్మత్స సూర్యనారాయణరాజు, పోణంగి రామకృష్ణారావు, నేనూ ఐదు దశాబ్దాలుగా నారాయణరావుగారి దోస్తులం. నారాయణరావుగారు కాలేజీలో మేష్టారే అయినా, మాకెవ్వరికీ డైరెక్ట్‌గా పాఠం చెప్పిన మేష్టారు కాదు. అందుకే, దోస్తులం అన్నా! మా రాజు (నారాయణరావుగారు పిఎచ్.డి. డిగ్రీ కోసం రాసిన పరిశోధనా వ్యాసం 'తెలుగులో కవితా విప్లవాల స్వరూపం' ఊరికేనే అంకితం పుచ్చుకున్నవాడు! రాజు మూడేళ్ల క్రితం స్వర్గస్తుడయ్యాడు!), శాంతి నికేతనం నుంచి తిరిగి వచ్చాడు 57-58లలో! మార్క్స్, కాడ్వెల్, కామూ, కాఫ్కాలని పట్టుకొని! అందరం హుటాహుటీన చదివేశాం. ఆ తరువాత బెకెట్, ఉనా మునో, పిరాండెల్లో, అయనెస్కోతోపాటు హక్స్లీ, హెమింగ్వే, సాతర్! ఒక పద్ధతి లేదు, ఒక వరసలేదు; దొరికిన పుస్తకం చదవడం, కొన్నాళ్లపాటు, చదివిన కొత్త పుస్తకం మత్తులో పడటం!

సుమారు ఒక దశాబ్దంపాటు, ఎండాకాలం శలవల్లో కలవడం, అర్ధరాత్రుళ్లు ఇరానీ టీ తాగి, వాద ప్రతివాదాలు చెయ్యడం మామూలయ్యింది. ఇదే రోజుల్లో, వారానికొక ఉత్తరం ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికకి! చైనా అణుబాంబు ప్రయోగం నుండి, ఏలూరుకి రెండు రైలు స్టేషనులు అనవసరం, దండగ,




అనీ! సాతర్ నోబెల్ బహుమతి నిరాకరించినందుకు హర్షం వెలిబుచ్చుతూ అతనికి ఒక ఉత్తరం, హక్స్లీ ఇల్లు కాలిపోతే, విచారం వెలిబుచ్చుతూ అతనికో ఉత్తరం; నేను డ్రాఫ్ట్ రాయడం, అందరూ సవరించడం ఆ రోజుల్లో నేనొక ఉత్తర కుమారుణ్ణే!

నారాయణరావుగారు ఈ పాశ్చాత్యులతో పాటు, కృష్ణశాస్త్రిని, శ్రీశ్రీని, శ్రీనాథుడినీ, విశ్వనాథనీ శ్రద్ధగా చదివేవారు. బొమ్మకంటి సింగరాచార్యులు,

శ్రీనివాసాచార్యుల ప్రభావం కావచ్చు. ఈరకమయిన అధ్యయనం చెయ్యడం, నారాయణరావుగారికే సాధ్యం అయ్యింది. అంతేకాదు; పరిచయస్తులందరిచేతా చదివించి వాదన చెయ్యడం ఆయనకి వేడుక కాదు, తన నిబద్ధతకి నిదర్శనం. అటు శ్రీశ్రీనీ, ఇటు విశ్వనాథనీ ఒకేబిగిన చదివి వాళ్ల కవిత్వాన్ని సమానంగా మెచ్చుకోగలగడం చాలామందికి సంకటంగా ఉండేది. (నిజం చెప్పద్దూ! ఆ రోజుల్లో మాకూ కాస్త ఇబ్బందిగానే ఉండేది!)

మౌఖిక సాహిత్యంతో చిన్నప్పుడే ఉన్న పరిచయం, ప్రాచీన ఆధునిక సాహిత్యాల అధ్యయనం, సాహిత్యానికీ సాంఘిక అస్తిత్వానికీ జమిలిగా ఉన్న సంబంధం నిరూపించిన పాశ్చాత్య సిద్ధాంతాల పఠనం ఈ అంశాలపై తన ప్రావీణ్యత తాను తరువాత రాసిన సిద్ధాంత వ్యాసం, తెలుగులో కవితావిప్లవాల స్వరూపం లో స్పష్టంగా కనబడుతుంది. తెలుగు సాహిత్యచరిత్ర గతికి ఒక నియతమయిన స్వరూపం ఉన్నదని నిరూపించినది ఆ పుస్తకంలో!

'తెలుగులో కవితా విప్లవాల స్వరూపం' గురించి రెండు మాటలు చెప్పడం అవసరం. ఆంధ్ర విశ్వవిద్యాలయం వారివద్ద పిఎచ్.డి. డిగ్రీ కోసం రాసిన పరిశోధనా వ్యాసం ఈ పుస్తకం. 1974లో నారాయణరావుగారికి విశ్వవిద్యాలయంవారు డాక్టరేట్ డిగ్రీ ఇచ్చారు. మొట్టమొదటిసారిగా వ్యవహారిక భాషలో రాసిన తెలుగు థీసిస్! 1978లో విశాలాంధ్ర ప్రచురణాలయంవారి ద్వారా ప్రచురించబడినది. మూడు దశాబ్దాలలో, చాలా కాలం ఎం.ఏ. విద్యార్థులకి పాఠ్యగ్రంథం అయిన తరువాత కూడా, అంటే ఇప్పటివరకూ, ఈ పుస్తకంపై చెప్పుకోదగిన విమర్శనా వ్యాసం రాలేదు. వచ్చిన బహు కొద్ది విమర్శలూ, పక్షపాతంతో రాసినవేనని చెప్పవచ్చు.

ఇరవై ఏళ్ల క్రితం చలమాల ధర్మారావుగారు (ఆయన తెలుగు భాషకి, స్కూళ్లల్లో తెలుగులో బోధనకీ, ప్రభుత్వం తగిన వనరులు కల్పించాలని చాలాకాలంగా నిర్విరామంగా కృషి చేస్తున్న ప్రముఖ వ్యక్తి!) నాతో అన్నారు: నారాయణరావు సిద్ధాంత గ్రంథం తెలుగులో విమర్శకి, పరిశోధనకీ చేసిన ఉపకారం, ఇంకొక పాతికేళ్ల తరువాత తెలుస్తుంది, అని!

నారాయణరావుగారు మేడిసన్‌లో విస్కాన్సిన్ విశ్వవిద్యాలయంలో గత మూడు దశాబ్దాల పైచిలుకు అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. దక్షిణ ఆసియా విభాగంలో సాహిత్యంపై, సాహితీచరిత్రపై ఆయన చేసిన పరిశోధనలని గుర్తించి, విస్కాన్సిన్ విశ్వవిద్యాలయం నారాయణరావుగారిని కృష్ణదేవరాయ ప్రొఫెసర్ ఆఫ్ లాంగ్వేజస్ అండ్ కల్చర్స్ ఆఫ్ ఏషియాగా గుర్తించి గౌరవించింది. భారతదేశ సాహిత్యాన్ని, ముఖ్యంగా దక్షిణ భారత సాహిత్యాన్ని, తెలుగు సాహిత్యం-చరిత్రలు నాభిస్థానంగా నిలబెట్టిన ఖ్యాతి నారాయణరావుగారిదే! అందుకే, ఆయనని కృష్ణదేవరాయ ప్రొఫెసర్ అని పేర్కొన్నారు! ఈ మూడు దశాబ్దాలలో నారాయణరావుగారు చేసిన కొన్ని అనువాద గ్రంథాలు, రాసిన పుస్తకాలు, వ్యాసాలు గురించి సంక్షిప్తంగా ముచ్చటించుకుందాం.

మొట్టమొదటి అనువాద గ్రంథం, ధూర్జటి రాసిన శ్రీ కాళహస్తీశ్వర శతకం. 1987లో బర్కెలీ విశ్వవిద్యాలయం ప్రచురించింది. శతక సాహిత్యం పై, రాజులకి కవులకీ మధ్య ఉన్న సంబంధాల చరిత్ర, కాలక్రమేణా ఆ సంబంధాలలో వచ్చిన మార్పులు నారాయణరావుగారు రాసిన వెనుక మాటలో అతి నైపుణ్యంగా చర్చించబడ్డాయి. ధూర్జటి కవిత్వాన్ని బాగా అర్థం చేసుకోడానికి ఈ వ్యాసం చాలా ఉపయోగపడుతుంది. ఈ సందర్భంలో ఆయన (ఇతర పండితులతో కలసి) చేసిన అన్ని అనువాద గ్రంథాల గురించి ఒక ముఖ్యమైన విషయం చెప్పడం అవసరం. అనువాదం ఎలా ఉన్నదీ, ఫలానా తెలుగు మాటకి ఫలానా ఇంగ్లీషు పదం సబబేనా కాదా అనే సాధారణమైన లౌకిక ప్రశ్నలు కాసేపు పక్కకినెట్టి, పుస్తకం చివర రాసిన వెనుక మాటల వ్యాసం చదవడం అవసరం. ప్రతి పుస్తకానికీ ఉన్న వెనుక మాటలలో ఆ పుస్తకానికి, ఆ పుస్తకం వచ్చిన శతాబ్దానికీ సంబంధించిన సాహిత్య సాంస్కృతిక చరిత్ర విమర్శనాత్మకంగా, కూలంకషంగా చర్చించబడి ఉండటం ఈ అనువాదాల ప్రత్యేకత.

తరువాతి అనువాదం (1990), పాల్కురికి సోమనాథుని బసవపురాణం. దీనిని ప్రిన్స్టన్ విశ్వవిద్యాలయం వారు ప్రచురించారు. ఈ పుస్తకానికి


రాసిన విమర్శనాత్మక పరిచయ వ్యాసం, టీక వ్యాఖ్యానం విజ్ఞులకీ సాహితీ పిపాస ఉన్న విద్యార్థులకీ ఎంతో ఉపయోగకరమైంది.

తరువాతి పుస్తకం తెలుగువారికి ఎంతో ముచ్చట గొలిపే అనువాదం; చాటుపద్యాల సంకలనం. ఈ సంకలనాన్ని (1998) బెర్కెలీ విశ్వవిద్యాలయం ప్రచురించింది. చాటువుల గురించి ఇంతకు పూర్వం విమర్శకులు చేసిన అపవాదులని అతి చాకచక్యంగా ఖండించిన వ్యాసాలు పుస్తకం ముందు, పుస్తకం చివర ఉన్నాయి. చాటు పద్యాలకున్న ప్రత్యేకత, మౌఖిక సాహిత్యంలో వీటి ప్రాముఖ్యత చదువరికి మంచి శిక్షణ ఇచ్చే వ్యాసాలు. ఈ వ్యాసాలు, చాటువుల పరిశోధనలో ముఖ్యాంశం తారీఖులు, దస్తావేజులు కావని మేల్కొలిపి చెప్పే వ్యాసాలు.

ఈ చిన్న పరిచయ వ్యాసంలో, అన్ని పుస్తకాల గురించీ వివరంగా చెప్పడం సాధ్యం కాదు. అందుచేత, కేవలం ఒక జాబితా ఇస్తాను. 1994లో క్షేత్రయ్య, రుద్రకవి, సారంగపాణి మొదలైన వారి పాటలు, 2002లో సుమారు వెయ్యి సంవత్సరాల సంప్రదాయ సాహిత్యం నుండి ఏరి చేసిన అనువాదాల సంకలనం, 2003లో ఇరవైవ శతాబ్దపు కవితల సంకలనం చెప్పుకోదగ్గవి.

పింగళి సూరన గారి కళాపూర్ణోదయం, ప్రభావతీ ప్రద్యుమ్నం (2003, 2006) వేరుగా పేర్కొనాలి. ముఖ్యంగా, కళాపూర్ణోదయం దక్షిణ ఆసియాలో పదహారవ శతాబ్దంలో వచ్చిన మొట్టమొదటి నవలగా నిర్ధారించి రాసిన వ్యాసం, నవల చదివిన తర్వాత చదవవలసిన ప్రత్యేక వ్యాసం. ఇందులో సూరన్నని సెర్వాంటెస్ (Cervantes)తో పోల్చిన భాగాలు అనువాదకుల సునిశిత ప్రజ్ఞకి నిదర్శనాలు. ఈ రెండు కథలూ అద్భుతమైన కథలు. తెలుగులో చదవడానికి బిడియపడేవారిని ఈ అనువాదాలు తప్పక ఆకర్షిస్తాయి.

2005లో సుమారు ఒక వంద అన్నమయ్య కీర్తనలు అనువదించబడ్డాయి. అన్నమయ్య పదాలు కొన్ని ఆధ్యాత్మికమని, మరికొన్ని శృంగారమనీ విభజించినా, ఈ పుస్తకంలోని వెనుకమాట చదివితే, ఈ రెండు విభాగాలూ ఒకదానితో మరొకటి ఎలా పెనవేసుకొని సమగ్రత చేకూర్చుతాయో బోధ పడుతుంది.



దక్షిణ భారత (సాహిత్య)చరిత్రకి సంబంధించిన రెండు పుస్తకాలు చెపవికోదగ్గవి. మొదటిది Symbols of Substance (1992), రెండవది Textures of Time (2002, 2003). ఈ రెండవ పుస్తకం 2004లో ఫ్రెంచ్ లోకి అనువదించబడింది. ఇది తెలుగులోకి అనువదించవలసిన అవసరం ఉన్నది.

ఇవికాక, సంస్కృతం నుంచి ఇంగ్లీషులోకి కాళిదాసు రచన విక్రమోర్వశీయం, కన్యాశుల్కం అనువాదం, శ్రీనాథుని సాంస్కృతిక జీవిత చరిత్ర చదవదగ్గవి.

ఇవికాక, సుమారు అరవై పైచిలుకు తెలుగు సాహిత్యంపై పరిశోధనా వ్యాసాలు (విశ్వనాథ సత్యనారాయణగారి హాహా హూహూ, వీరవల్లడు, అనువాదాలు వ్యాసాలుగా పేర్కొంటున్నాను, స్త్రీల రామాయణ పాటలు వగైరా) ప్రచురించారు నారాయణరావుగారు.

ఉత్తర అమెరికాలో కనీసం ఒక పది పేరుమోసిన విశ్వవిద్యాలయాలలో తెలుగు బోధన, తెలుగు సాహిత్యంపై, తెలుగు సంస్కృతిపై, సాహిత్య సాంస్కృతిక చరిత్రపై పరిశోధన చెయ్యటానికి వెసులుబాటు కల్పించడం కోసం నారాయణరావుగారు నిర్విరామంగా కృషి చేస్తున్నారు. ❀




# కేరాఫ్ బావర్చి

* చరణ్ పరిమి

కథలకు కేరాఫ్ ఆ కేఫ్, ఇరానీ చాయ్ గుమగుమల మధ్య కబుర్లు కలగలిసిపోతాయి అబ్‌స్ట్రాక్ట్ చిత్రంలో అర్థంలా. విడదీసి చూస్తే ఒక సంభాషణ నిండా భవిష్యత్తుంటే, మరో సంవేదనంతా గతమే. సమయం ఏదైనా అక్కడ 30 మంది కనిపిస్తారు, అది కృష్ణానగర్ సినీజీవులకు కామన్ అడ్డా. ఏ ఫిల్మ్ ఆఫీస్‌లో గెటౌట్ అన్నా, ఇక్కడ గెట్‌ఇన్ అవ్వచ్చు.





చరణ్ పరిమి మొదటి కథ ప్రేమ పిలుపు ఫిబ్రవరి 2017 తెలుగు వెలుగులో అచ్చయ్యింది. ఇప్పటిదాకా 10 కథలు, వివిధ పత్రికల్లో కొన్ని వ్యాసాలు రాశారు. కొంతకాలం జర్నలిస్టుగాను, కార్టూనిస్టుగాను పనిచేసి, ప్రస్తుతం సినిమాల్లో అసోసియేట్ డైరెక్టరుగా ఉన్నారు. నివాసం హైదరాబాదు.

ఇంతమందిలో నేనొక్కడినే ఎందుకు సైలెంట్‌గా ఉంటానంటే, నా ఎదుటి జంటల జగడాలలోకి చెవులు దూర్చడానికి, ఏదైనా లీడ్ దొరకొచ్చు, ఇంకేదైనా సినిమా కబురు కిక్కివ్వచ్చు. రాబోయే వర్షానికి పొలంలో తూనీగల సంకేతం రైతన్నకు ఉత్సాహం ఇచ్చినట్లు.

నేను చెప్పిన కథలో క్లైమాక్స్ బలహీనంగా ఉంది, హీరో పాత్రకి జస్టిఫికేషన్ చెయ్ అన్నాడు నిర్మాత. నా కథలో నాయకుడు తెలుగు సినిమా నాయకుడిలానే ఉన్నాడే, ఏం చేయాలో అర్థంకాలేదు. కథ మధ్యలో రైటర్స్ బ్లాక్ వచ్చినప్పుడు ఇలా వచ్చి రెండు చాయ్ తాగి మేధో మథనం చేస్తే కథకు, నా నిరీక్షణకు క్లైమాక్స్ వచ్చేస్తుందని ఆశ. అట్లా ఎన్నో కథల పుట్టుకకు పురుడు పోసిన ఈ బావర్చిలో ఈ మధ్య గమనిస్తున్నాను కంచికి చేరని కథలు అనేకం.

*

క్లైమాక్స్ పూర్తిచేసి ఇవ్వడానికి మూడురోజులు టైం ఉంది. ఒకవేళ డెడ్‌లైన్‌లో పని పూర్తికాకపోతే! సన్నగా వణుకు మొదలైంది. నెవర్... నెవర్... నెవర్...

నాలుగింటికి వచ్చి నాలుగో చాయ్ తాగుతుండగా కనిపించింది నా కుడివైపు మూడవ టేబుల్ దగ్గర కూర్చున్న అమ్మాయి. రెండుసార్లు సర్దుకుని మూడోసారి చిరాకుగా చూసింది. అప్పటికి తేరుకొని తల తిప్పుకున్నాను. ఒక నిమిషం గ్యాప్ ఇచ్చి ఇంకా కోపంగానే ఉందా అని ఓరకంట చూశాను, అదే సమయానికి ఆమె కూడా. అప్పుడే తెలిసింది అందగత్తేనని ఈసారి స్టయిల్‌గానే తల తిప్పుకున్నాను. వెళ్లేముందు ఆ ముందు సీట్ అమ్మాయితో మాట కలుపుదామా. అటువైపు చూశాను, తను ఎవరితోనో గొడవపడుతోంది, అది ముగిశాక వాళ్లతోనే వెళ్లిపోయింది. నేను మాత్రం వచ్చిన పని తప్ప మిగతావన్నీ పట్టించుకున్నా, నైట్ 12, క్లోజింగ్ టైం, అప్పుడే ఒకరోజు అయిపోయింది.

*

అరె కాకా దో చాయ్ లా. అన్ని వైపుల నుంచి అరుపులు, ఇరవై ఆర్డర్లు అయితేగాని కదలడు వెయిటర్, అదో టైపు.

ఎక్కడి నేను, ఇక్కడికి వచ్చిపడ్డాను! చరిత్ర కథలు ఇచ్చే కిక్కుతో కథలు రాద్దామని బయల్దేరాను, కష్టపడి ఓ హీరోయిన్ ఓరియంటెడ్ కథ రాసేశాను. ఇంటాబయటా పోరాడి నటిగా ఎదిగిన యువకేతన నా 'చేతన'. ప్రొడ్యూసర్ ఇంట్లో వాచ్‌మెన్‌కి క్లైమాక్స్ నచ్చలేదు, దాంతో ప్రొడ్యూసర్‌కి కూడా. కాబట్టి కొత్త క్లైమాక్స్ రాసుకు వెళ్లాలి.

ఆలోచిస్తే రోజుకి రాండమ్‌గా 20 వేల నుంచి 60 వేలదాకా ఆలోచనలు వస్తాయట, వాటిలో కాసిన్ని చాలు కథ పూర్తవుతుంది. అప్పుడప్పుడు వచ్చే కొన్ని ఆలోచనలు ఎంత నిష్కర్షగా ఉంటాయంటే... అదిగో రోడ్డుమీద ఎదురుగా కిలకిలమంటూ వచ్చే పాపకి యాక్సిడెంట్ అవుతుంది, తనకి బ్లడ్ కావాల్సి వచ్చింది. పాప అమ్మానాన్న చుట్టుపక్కల వాళ్లని అడుగుతూ తల్లడిల్లుతున్నారు. కాసేపటికి రక్తదాత దొరికాడు, అతన్ని తీసుకొని హుటాహుటిన డాక్టర్ దగ్గరికి వెళ్లారు. డాక్టర్... పాప ఇక లేదన్న చేదువార్త చెప్పాడు. ఆ కన్నవాళ్లు గుండెలవిసేలా విలపించారు. ఎంత సెంటిమెంట్ పండించాను. నన్ను నేనే అభినందించుకున్నాను.

కాలం భస్మాసుర హస్తంలా తనను తాను హరించుకుంటూ ఉంటుంది.

"దారికి అడ్డం తొలుగుతారా," ఎవర్నో దబాయిస్తుంది ఓ అమ్మాయి, తలెత్తి చూశాను... బ్లూ జీన్స్, పింక్ కలర్ మోడ్రన్ టాప్‌లో అతిగా పండిన పెదవులతో, కేర్‌లెస్ నడకతో ఇటువైపే వస్తుంది. నిన్నటి అమ్మాయే! కేఫ్‌లో అన్ని సీట్లు ఖాళీగా ఉండగా నేను నిన్నటి సీట్లోకి ఎందుకు వచ్చాను? కాలేజీ మొహం చూడనివాడు గర్ల్ ఫ్రెండ్ కోసం రోజూ కాలేజీకి వచ్చినట్టు. తను మధ్యలో ఆగి వెనక్కి చూసింది, ఫ్రెండ్ అనుకుంటా ఫాలో అయ్యింది. అమ్మయ్య సరిగ్గా నిన్నటి సీట్‌లో కూర్చుంది. అక్కడే ఎందుకు కూర్చోవాలి! ఇలాంటి ఈక్వేషన్లు ఎందుకు వస్తాయో, స్కూల్లో ఫ్లేమ్స్ ఆడినట్టు. మూడుసార్లు నా వైపు చూసింది, నేను మాత్రం ఒక్కసారే చూశా, ఇక తల



తిప్పితేగా, మనసుకి తీయటి పులకింత.

తను హీరోయిన్ ట్రైల్స్ వేస్తోందా! అలా కాకుంటే బాగుండు, లేకపోతే ఎవడో ఛాన్స్ ఇచ్చేస్తాడు, నా ఛాన్స్ కొట్టేస్తాడు. నేనే వెళ్లి డైరెక్టర్ని అని పరిచయం చేసుకుంటే పోలా, పోదులే... ఒక అబద్ధంతో మొదలై వెయ్యిన్నొక్క అబద్ధాలతో ముగుస్తుంది, కొందరి బయోగ్రఫీలా. ఆ అందం, కాన్ఫిడెన్స్, యారగేన్స్‌ల కాంబినేషన్ నా కథకి పర్ఫెక్ట్ హీరోయిన్ అనిపిస్తుంది. నా కథతో అప్రోచ్ అయితే, కాని స్టార్ హీరోయిన్ ఉంది మాకు. అవునూ! అసలు నేను వచ్చింది కథలో డెప్త్ పెంచడానికి కదా, ఓ మై గాడ్! ఊరికే మూడు గంటలు గడిచిపోయింది. ఈ ప్రొడ్యూసర్ ఏ బ్యాంకాక్‌కో పంపించక బావర్చికి తోలాడు... అంబ పలకటం లేదు.

*

ఒకటిన్నర రోజు గడిచింది, ఈరోజు నాకన్నా ముందుగానే వచ్చేసింది నా హీరోయిన్. నా ఆలోచన గతి తప్పిన ట్రాక్టర్లా అడ్డదిడ్డంగా వెళుతుంది. ఎక్కడో పల్టీ కొట్టేలా ఉన్నాను. దిక్కులు చూస్తుంటే తను లేచి నా వైపే వస్తుంది, అదేంటి! నా ఎదురు సీట్‌లో కూర్చుంది? నా గుండె గేర్ మార్చింది... లబ్ డడబ్, లబ్ డడబ్...

“మీరు డైరెక్టర్ జేమ్స్‌రత్నం కదూ? అదే ‘ప్రేమ పురుగులు’ అనే సినిమా తీశారు.”

అంత చండాలమైన టైటిలా! నేను కాదని కరాఖండిగా చెప్పేశా.

“అలా అనిపిస్తేనూ,” లేవబోయింది.

“మీరు హీరోయిన్‌లా ఉన్నారు.”

“నేనా, నిజానికి హీరోయిన్‌నే,” ముసిముసిగా నవ్వింది.

“అవునా!!! ఏ సినిమాలో?”

“చెప్పాక వెంటపడకూడదు, ఓ వెబ్ సిరీస్‌లో. మరి నువ్వు?”

“నేను డైరెక్టర్‌గా సినిమా తీసే పనిలో ఉన్నా.”

“కాస్టింగ్ అయిపోయిందా?” ఆమెకు ఏం కావాలో అది అడిగింది.

“ఇంకాలేదు.”

వెంటనే నా ఫోన్ అడిగి తీసుకొని తన నెంబర్‌కి మిస్డ్ కాల్ ఇచ్చింది. అలా మాట్లాడుతూ పక్కకి తిరిగి చూడగా కనిపించాడు ప్రశాంత్ అన్న. క్యాంపస్‌లో సీనియర్, ఇప్పుడు ఇండస్ట్రీలో కూడా, దీనస్థితిలో మాత్రం కాకూడదు.

ఈ సితార ఏదేదో మాట్లాడుతుంది, కానీ నా దృష్టి అంతా అతని మీదే.

ప్రశాంత్ అన్న నాలుగేళ్లుగా అసిస్టెంట్ డైరెక్టర్, ఎందుకనో ఊపిరి సాధారణ స్థాయి కన్నా గట్టిగా తీసుకుంటున్నాడు. లోపల ఖాళీ అది ఫిల్ చేస్తున్నట్టుంది, మనసు చివుక్కుమంది. భోజనం పెట్టిస్తే, ఏమనుకుంటాడో! డబ్బు తీసుకుంటాడా! పైగా ఈ అమ్మాయి నేనేదో ఇంప్రెషన్ కోసం చేశాను అనుకుంటే? అనుకోనీ, వెళ్లి మాట కలిపి నాకు సినిమా ఛాన్స్ వచ్చింది, ఇదిగో నీకు గిఫ్ట్ అంటూ జేబులో నోటు పెట్టేద్దాం. ఆ! అంతలోనే మరో వ్యక్తి చేయి ఆయన జేబులో దూరింది. ఈ హైదరాబాదులో మంచి ఫ్రెండ్‌ని సంపాదించుకున్నాడు. ఆయన కళ్లలో నీళ్లు చూడడం ఇష్టం లేక తల తిప్పుకున్నాను.

నా ఎదురుగా మరో జంట. “5 లక్షలు చాలు,” రౌడీ క్యారెక్టర్‌లో సరిపోయే వ్యక్తి అన్నాడు.

“దానికే సినిమా అయిపోతుందా?” ఆశపడ్డాడు కమెడియన్‌కి సరిపోయే కుర్రోడు.

ఈ సంభాషణ ఏదో ఇంట్రెస్టింగ్‌గా ఉంది నాకేమైనా లీడ్ దొరకొచ్చు. ఉచ్చు వేసిన వేటగాడిలా వాళ్ల మీద దృష్టి పెట్టాను.

రౌడీ క్యారెక్టర్ చిటికెలు వేస్తూ, “సినిమా తీయడం టీ తాగినంత సులభం, 5 లక్షలతో షూటింగ్ స్టార్ట్ చేస్తాం, ఫటాఫట్ చేస్తుండగా ఇంకో ముగ్గురికి కథ చెప్తాం. మొత్తం 20 లక్షలతో షూటింగ్ పూర్తయిపోతుంది. నాకు తెలిసిన సీరియల్ యాక్టర్‌ని తీసుకొస్తా. ఫొటోలో సెలబ్రిటీ ఉంటే, పేపర్‌వాళ్లు ఆ ఫోటో

వేసి న్యూస్ రాస్తారు. తీసిన సగం ఫుటేజ్ చూపించి శాటిలైట్ రైట్స్ డబ్బులు తీసుకుంటాం. ఆ డబ్బుతో పబ్లిసిటీ చేసేస్తాం. యూత్ ఎగబడతారు. సినిమా బంపర్ హిట్.'' మాటల్లోనే మాహిష్మతిని చూపిస్తున్నాడు.

నా హీరోయిన్ సంతూర్ యాడ్‌లో సైడ్ యాక్టర్‌లా నోరు తెరిచింది.

"రెండు నెలల్లో పెద్ద మల్లేష్ మ్యాజిక్ స్టార్ మల్లేష్‌బాబు అవుతాడు. ఏమంటావ్?'' రౌడీ పాత్రధారి.

"వాడికి ఇంత మేనేజ్‌మెంట్ స్కిల్స్ ఉంటాయని నేనైతే ఎక్స్‌పెక్ట్ చేయలేదు,'' తనతో అన్నాను.

"ఇంత సింపులా హీరో అవ్వడం!!'' ఆమెలో ఆశ, అపనమ్మకం, రెండునూ.

"ఏంటి సింపుల్, వీడిని మంచి సాఫ్ట్‌వేర్ కంపెనీలో పెడితే లక్షలు తీసుకుంటాడు. ఇప్పుడు కూడా అవే తీసుకుంటున్నాడులే.''

తను ఏదో పరధ్యానంలోకి వెళ్లింది,


హీరో తనని సెవెంటీ ఎంఎంలో చూసుకుని, "ఊరికి వెళ్లి డబ్బులు 10 లక్షలు పట్టక వచ్చేస్తా,'' ఉత్సాహంగా కేకేశాడు మల్లేష్‌బాబు.

ఉచ్చులో జింక పడింది, అసలు వేటగాడు వీడు. పదే పది నిమిషాలు, 10 లక్షల బేరం కుదిరిపోయింది. రౌడీ క్యారెక్టర్ హీరో క్యారెక్టర్‌ని ముద్దు పెట్టుకున్నాడు, పేకాట పాపారావు జోకర్ కార్డుని ముద్దాడినట్లు. ఇటుచూస్తే నా నాయకి లేదు, ఏంటి ఈ అమ్మాయి నాకు ఓ పజిల్‌లా ఉంది!

❇

ఇంకోరోజు కాలగర్భంలో కలిసిపోయింది. ఎందుకో నిద్రపట్టడంలేదు, తనకి వాట్సప్ చేద్దామా, ఇప్పుడే వద్దు, డెడ్ లైన్‌కి 24 అవర్సే మిగిలాయి. ఇన్ టైమ్‌లో ఇవ్వకపోతే భవిష్యత్తు పోతుంది. ఆ తర్వాత జరిగే పరిణామాలు ఎలాగైనా ఉండొచ్చు. తీవ్రంగా ఆలోచించాను, వచ్చింది... నాలుగింటికి నిద్ర, కళ్లు తెరిచేసరికి సగంరోజు పూర్తయింది. మధ్యాహ్నం మూడింటికి బావార్చికి చేరి మూడు టీలు తాగేశాను. నా హీరోయిన్ ఇంకా రాలేదు. హమ్మయ్య, ఊహూ, వస్తే బాగుండు. నా కెరీర్‌ని నిర్ణయించే చివరి గంటలు. మైండ్ ప్రతి ఇన్ఫర్మేషన్‌ని ఇమేజ్ రూపంలో మనకి అందిస్తుంది. ఈరోజు ఎందుకో ఒక్క ఇమేజ్ కూడా బ్లింక్ అవ్వట్లేదు. ఎక్కడో చూసినవో, ఎప్పుడో చదివినవో, ఎవరి ద్వారానో విన్నవో ఏది గుర్తు రావట్లేదు.

ఇప్పుడే వచ్చిన నా హీరోయిన్ని చూసి పలకరింపుగా నవ్వా, దాంతో వచ్చి నా ఎదురుగా కూర్చుంది. తన కళ్లలోకి చూడడం మనసును చదవడమే, ఎటొచ్చీ తన చూపు తిన్నగా లేదు. గత అనుభవం దృష్ట్యా నేను నోరు మెదపలేదు. ఇన్ని రోజులు ఐడియాలు రాకుండా డిస్టర్బ్ చేసింది తనే. ఒక మగాడి ఓటమి వెనుక కూడా ఇలాంటి ఆడవాళ్లు ఉంటారు. నిమిషాలు కాళ్లకింద మంచుముక్కల్లా కరిగిపోతున్నాయి. నాలో నిశ్శబ్దం, తనలో ఏదో యుద్ధం, చుట్టుతా రణరంగపు హాహాకారం. నగారా మోగింది, ప్రొడ్యూసర్ ఫోన్.



"సర్ అయిపోయింది, తెల్లవారగానే మీ దగ్గర ఉంటా," అప్రయత్నంగా అబద్ధం ఆడేశా.

ఆమె పకాలున నవ్వి, "నీ మొహం అవుతుంది, కందుకూరు నుంచి హైదరాబాదు ఎంత దూరమో తెలుసా! తెలీదు! మరి ఎలా అవుతుంది!?" కొత్త యాంకర్‌లా తిక్కగా వాగింది.

"దానికి దీనికి ఏంటి సంబంధం?" అసహనాన్ని దాచుకోలేకపోయాను.


"అదే మా ఊరు, అక్కడి నుంచి ఇక్కడికి రాగానే అన్ని జరిగిపోవు. సరే వదిలేయండి, మీ దగ్గర నా నెంబర్ ఉన్నా మాట్లాడలేదు. కాల్ చేస్తే వేషం అడుగుతాననుకున్నారా?"

"అదేం లేదు," కళ్లలోకి చూస్తే అన్ని పట్టేసేలా ఉంది, తల దించుకున్నాను.

"ఏంటి? తల దించావు? నీ మొహం మీద ఎప్పుడైనా వేడివేడి టీ పడిందా?"

వెన్నులో వణుకు పుట్టింది, కొంపదీసి టీ మొహానికి కొడుతుందా? ఏదేదో మాట్లాడుతుంది ఏంటి! ఇంకా నయం ప్రపోజ్ చేయలేదు.

"మాట్లాడవేంటి? సూపర్ సినిమా తీశానని ఈగో కాబోలు."




"నేను ఇంకా సినిమా తీయలేదు."

"అవును కదా! నేను మీ కథ గురించి మాటలాడుతున్నా."

"నేను మీకింకా కథ చెప్పలేదు."

"జేమ్సురత్నం కథ చెప్పాలా ఏంటి!"

"దేవుడా! నేను జేమ్సురత్నం కాదు."

కాసేపు సైలెంట్ అయింది.

"మీరు వెళితే నేను కథ ఆలోచించుకుంటా."

"కథలు రాయాలంటే కె.బి.ఆర్.కో, కృష్ణకాంత్ పార్క్‌కో వెళ్లాలికానీ ఇక్కడికి వస్తారా? నీ వాలకం చూస్తుంటే సినిమా తీసేలా లేవు హ... హ... హ..." అదే వెర్రినవ్వు.

అందమైన అమ్మాయిలకు బుర్ర తక్కువ అంటారు, నిజమే.

"అక్కడి జనం మధ్య సాధ్యం కావట్లేదులెండి."

"ఓహో... సరే ఇది చెప్పు, ప్లాస్టిక్ సర్జరీ గురించి మీకేమైనా తెలుసా?" అవధానాల్లో అప్రస్తుత ప్రసంగికుడిలా ఈమెని పెట్టాలి.

"అంటే... ఆ సర్జరీలతో ముక్కు, మూతి సొట్ట తీయించుకోవచ్చు."

"మెడ మీద ఈ గాట్లు పోగొట్టవచ్చా?"

"ఏంటది? ఏదో చిరుతపులి మీద పడ్డట్టు."

"పులి కాదు తోడేలు అనుకో, హూ! చాయ్ తాగుదామా?"

"ఇప్పుడే తాగారుగా."

"అయితే కూల్‌డ్రింక్ తాగుదాం."

"వాట్!!"

ఆర్డర్ చేసేసింది. "ఇక్కడ ఎక్కువగా పార్టీలకు వెళ్లకు."

"నాకు అలవాటు లేదు."

"కానీ నజీర్ వెళతాడు, నాకు నచ్చదు," దిగాలుగా అంది.

"అతనెవరు?"



"అది తెలిపే రోజు వస్తుందిలే."

తెలుసుకుందామని నాకైతేలేదు. గట్టిగా కేకేసి డ్రింక్స్ తెప్పించింది. అక్కడున్న థర్టీ మెంబర్స్ మావైపు చూశారు.

"తాగండి," అంటూ ఎడిషన్ తీసింది, ఆఫర్ చేసింది. నాకు అలవాటు లేదు.

గట్టిగా దమ్ము లాగి వదిలి, "అమ్మాయి హత్య చేయడం చూశావా?"

"అబ్బాయిలు చేయడం కూడా చూడలేదు."

"హ... హ... హ... మరి ఆర్జీవిలా క్రైమ్ స్టోరీలు ఎలా రాస్తావు?"

"హర్రర్ రాస్తానంటే దయ్యాన్ని చూపిస్తారేమో," కాస్త వెటకరించాను.

ఇద్దరమూ నవ్వుకున్నాం, తనని చూస్తే ఎందుకో కాస్త బెరుకుగా అనిపిస్తోంది. తను ఎందుకు నాతో ఇంతగా రాసుకుంటుంది? ఛాన్స్ కోసమేనా? మాటల్లో ఆ వాలకం లేదు!

"నైస్ జోక్, ఏకాంతాన్ని కూడా ఎక్కువగా అలవాటు చేసుకోకు, అది ఒంటరితనంగా మారవచ్చు."

నాకు హితబోధ చేస్తుంది ఏంటి?

"ఇఫ్ యు డోంట్ మైండ్, నేను టీ చెప్పుకుంటాను." నాకింకా బెరుకు పోలేదు.

తను సరే అనడంతో ఇద్దరికీ చెప్పాను, టీ రాగానే తీసుకొని గడగడ తాగబోయింది.

"జాగ్రత్త కాలుతుంది."

"ఐదుసార్లకి కాల్తుందేమో, 55 సార్లకి శరీరం అలవాటు అయిపోతుంది," ముభావంగా అంది.

"శరీరమా!?"

"అదే, నాలుక శరీరంలో భాగమే కదా."

ఏమీ అర్థం కాలేదు, టాపిక్ మారుద్దాం. "మీ నవ్వు బాగుంది," అన్నాను.

"నీ గడ్డం గుడ్లగూబ మొండెంలా ఉంది."

బిస్కెట్ కాస్త బుల్లెట్‌గా మారి రివర్స్ వచ్చి తగిలింది.

తను కొనసాగించింది. "సారీ, అన్నది నిన్ను కాదు, నజీర్‌ని. నీ సీట్‌లో కూర్చుంటాడు, నీలాగే అందగాడు. జేమ్స్‌రత్నం ప్రేమ పురుగులులో వీడికి ఓ పురుగుగా చాన్స్ వచ్చింది. కామెడీ సినిమా, 3 నెలల క్రితం షూటింగ్‌కి హంపి వెళ్లారు. అప్పటి నుంచి కాల్స్ లేవు. వాళ్ల ఫ్రెండ్స్‌ని అడిగితే షూటింగ్ అయిపోయింది అన్నారు. తనేమయ్యాడో చెప్పలేదు, హైదరాబాద్ వచ్చాక తన జతగా నేనే యాక్ట్ చేయాలి, జేమ్స్ రత్నంని ఒప్పిస్తాను అన్నాడు."

ఇద్దరి ఫోటోలు చూపించింది. అందగాడే, ఇక జేమ్స్ గడ్డానికి నా గడ్డానికి మాత్రమే పోలిక ఉంది. మరి ఎలా కన్ఫ్యూజ్ అయిందో!

"నజీర్ మీ బాయ్‌ఫ్రెండా?"

"అలా ఏం కాదు, కలిసి ఉండాల్సి వచ్చింది, అంతే."

"రేపో మాపో వస్తాడులే," ఏదో ఓదార్చాలి కాబట్టి.

"లేదు, తాగి ఏ అక్సిడెంట్‌లోనో...!?"

"అలా అయి ఉండదులే."

"ఉంటే వాడితోనే, రోడ్డుతో పోలిస్తే వాడి మనసు కాస్త మెత్తనిది, అలవాటు వల్ల రాళ్లగుట్టలు కూడా మెత్తటి పానుపు అవుతాయి," మెడమీది గాయాన్ని తడుముకుంది.

మాటలతో గతాన్ని తవ్వినట్లు ఉంది.

"పోతేపోయాడు కానీ, ఇప్పుడే పోవటం బాగా లేదు, పోస్టర్‌లో నా బొమ్మ చూపిస్తాను అన్నాడు, మాట నిలబెట్టుకోలేదు. వాడంటే నాకు అసహ్యం, అసహ్యం పుట్టేలా రాయండి," తను నాతో మాట్లాడినట్లు లేదు, తనతో తానే... తనలో తానే పోయినదేదో వెతుక్కుంటుంది.

ఇంతలో మొన్న ఆమెతో గొడవపడ్డ వాళ్లు వచ్చి ఆమెను తీసుకుపోతున్నారు, లేదు, లాక్కుపోతున్నారు. చేతులు కొరకబోయింది, తప్పించుకున్నారు. నావైపు చూసి ఫోన్ చేయమని బిగ్గరగా అరిచింది.



ఆమెవైపు నావైపు మార్చి మార్చి చూశారు జనం.

కిందపడిన టీ కప్పు శకలాలు ఏరుతూ నానా బూతులు తిట్టుకున్నాడు వెయిటర్.

టైమ్ చూస్తే 12, కేఫ్ లైట్లు ఆగిపోయాయి. ఇక ఆరేడు గంటల టైమ్ మాత్రమే ఉంది. మనసు ఎందుకో బరువుగా అయింది? అసలు తను ఏమి చెప్పింది? నరికేసిన చెట్టు శాఖలలా ఉన్న తన మాటలను పేర్చడం మొదలుపెట్టాను.

గాయం-తోడేలు,
రోడ్డు-పానుపు,
నజీర్-పోస్టర్,
శరీరం-అసహ్యం,

ఇది నిజంగా పజిలే, నా స్టడీ ప్రకారం తీవ్రమైన మానసిక సంఘర్షణ, ఆందోళన ఉన్నవాళ్లే అలా ప్రవర్తిస్తారు. లేదంటే అలా నటిస్తోందా?

నా కథ కంచికి చేరేలా లేదు, ప్రొడ్యూసర్‌కి ఏం చెప్పాలో అర్థంకాలేదు, ఆయన కాల్ చేస్తూనే ఉన్నాడు.

పొద్దున్నే ఆఫీసుకు చేరుకున్నాను, గొంతు ఎడారిలా తయారైంది, గుండె రైలింజన్‌లా పరిగెడుతుంది, తెనాలి రామలింగడి తిలకాష్ట మహిష బంధనంలా ఆశువుగా ఏదో ఒకటి అల్లేద్దాము. వాచ్‌మన్‌కి ఆయన ప్రొడ్యూసర్‌కి కథ చెప్పడం మొదలుపెట్టాను,

“ఓపెన్ చేస్తే హీరో ప్రొటాగనిస్ట్ చేతనను రోడ్డు మీద వదిలి వెళ్లిపోయాడు. గోడల మీద పోస్టర్లు మారుతున్నాయి, వారాలు తిరుగుతున్నాయి. చేతన అతని కోసం ఎదురుచూస్తూనే ఉంది. అతను ఎక్కడో చిక్కుకుపోలేదు, ఎక్కడికో పారిపోయాడు, అతనే హీరో... అతనే విలన్. చివరికి ఆమె ఒంటరిగానే అనుకున్నది సాధించింది. పోస్టర్‌లో తనను తాను చూసుకుంది.”

ప్రొడ్యూసర్ చప్పట్లు కొట్టాడు, నేను మాత్రం భయం భయంగా వాచ్‌మెన్ వైపు చూశాను, అతను వచ్చి గట్టిగా హత్తుకున్నాడు. మొత్తంగా ఆమె కథా సారం నన్ను ఒడ్డుకు చేర్చింది. పాత్ర గమ్యానికి, గమనానికి ముగింపు ఉంటుంది, ఉండాలి కూడా. అదే సినిమా కథ. కానీ ఆ అమ్మాయి గమనం మాత్రం ఆకాశమే, అది శూన్యత కలది, ముగింపు లేనిది. ఈ సినిమాలో తనకి వేషం ఇద్దామా!

*

ఈ ఆనందాన్ని ఇరానీ కప్పుతో పంచుకుందామని కేఫ్ వైపు నడిచాను. కృష్ణానగర్ సూర్యోదయ అపార్ట్‌మెంట్స్ గోడకి ఎప్పటిలాగే కొత్త పోస్టర్ ఆకర్షించింది. ‘మై డియర్ ప్రేమిక’ డైరెక్టర్ జేమ్స్‌రత్నం, హీరోయిన్ కాలు జాగ్రత్తగా పట్టుకున్న అతనేనా హీరో! పరిశీలనగా చూశాను, అతనే... నజీర్. బతికే ఉన్నాడుగా, తనకి చెప్పేద్దామా? కానీ వాడంటే అసహ్యం అందే, అయినా వాడే కావాలి!!

పజిల్ ఒక్కొక్కటిగా పూరించడం మొదలుపెట్టాను.

తను కేఫ్ నుంచి సరిగ్గా 11 దాటితేగాని వెళ్లడం లేదు, ఎక్కడికి? సమాధానం దొరుకుతోంది.

కృష్ణ నగర్ మెట్రో స్టేషన్ దాటాక మూసేసిన షాపులు, వాటి మెట్లమీద ప్రతి రాత్రి 11 గంటలకు తళుక్కుమనే తారలు, వాళ్లకు రోడ్డు పానుపు. ఈ తారలు ఏ పోస్టర్ల మీద ఉండరు. ఎందుకంటే వాళ్ల వెనక నజీర్‌లు ఉంటారు. ఇలా మిగిలే బతుకులు ఎన్ని?! ఇక అడుగు ముందుకు పడలేదు.

ప్రస్తుతం తను కేఫ్‌లోనే ఉంటుంది, సినిమాలో తనకి క్యారెక్టర్ ఉందా? అని నన్నడగలేదు, కానీ ఉంది... తనకి క్యారెక్టర్ ఉంది.

సినిమా బాగా తీయాలి అనుకుంటూ కేఫ్‌లో అడుగు పెట్టాను.

# తానా నవలల పోటీ - 2021

## ఉత్తమ నవలకు 2 లక్షల రూపాయల బహుమతి

ఉత్తర అమెరికా తెలుగు సంఘం – తానా (TANA) ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే నవలల పోటీని ఈ సంవత్సరం కూడా రెండు లక్షల రూపాయల బహుమతితో కొనసాగించాలని తానా కార్యవర్గం నిర్ణయించింది. 1997 నుంచి మధ్యలో కొంతకాలం విరామంతో తానా నవలల పోటీ నిర్వహిస్తోంది. 2017లో తానా నిర్వహించిన నవలల పోటీలో బహుమతికి ఎంపికైన ***శప్తభూమి, నీల, ఒంటరి,*** 2019 పోటీలో బహుమతి మొత్తం రెండు లక్షలు గెలుచుకొన్న **కొండపొలం** నవలలు సాహితీలోకంలో ఒక కదలికను తీసుకొచ్చాయి. తెలుగు నవలారంగంలో కొంతకాలంగా కనబడుతున్న స్తబ్ధతకు ఈ పోటీల వల్ల కొంత సడలింపు వచ్చింది. ఈ వాతావరణానికి కొనసాగింపుగా తెలుగు సాహిత్యంలోనూ, ప్రపంచ సాహిత్యంలోనూ కలకాలం నిలబడే నవలలను వెలికి తీసుకురావాలనే తానా ప్రయత్నానికి స్పందించి ఈ పోటీలో పాల్గొనవలసిందిగా తెలుగు రచయితలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము.

### నిబంధనలు

- నవలలు తెలుగు జీవితాన్ని ప్రతిబింబించాలి.
- ప్రపంచంలోని ఎక్కడివారయినా ఈ పోటీకి నవలలు పంపించవచ్చు.
- నవలకు పేజీల పరిమితి లేదు.
- బహుమతికి ఎంపిక కాని నవలలను తిప్పిపంపడం సాధ్యంకాదు. కాబట్టి జిరాక్స్ కాపీలు కూడా పంపవచ్చు.
- నవలలు తమ స్వంతమని, అనువాదాలు, అనుసరణలు కావని, ఇంతకుముందు ఎక్కడా ప్రచురితం కాలేదని, ఎక్కడికీ ప్రచురణకు పంపలేదని, తానా పోటీ ఫలితాలు వచ్చేవరకూ ఏ ప్రచురణకు, పోటీకి పంపబోమని పేర్కొంటూ హామీపత్రాన్ని జతచేయాలి.
- నవలలు తప్పనిసరిగా స్పష్టమైన చేతివ్రాతతో కాని, డిటిపి చేసికాని పంపాలి.
- డిటిపి చేసిన నవలలను **2021tananovel@gmail.com**కు పంపవచ్చు.
- నవలల పై రచయిత పేరు, చిరునామా ఉండకూడదు. అవన్నీ కవరింగ్ లెటర్ పై ఉండాలి.
- నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వివాదాలన్నింటినీ అమెరికాలోని మేరీలాండ్ రాష్ట్ర న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.
- **బహుమతి పొందిన నవల ఉన్నత ప్రమాణాలను అందుకునేటట్లుగా ఉండాలన్నది తానా ఆకాంక్ష. ఆ ప్రమాణాలను అందుకునే నవలలు పోటీకి రాని పక్షంలో బహుమతి ఇవ్వకపోవడం కానీ లేదా పూర్తి బహుమతి తగ్గించడం కానీ, ఒకటి కంటే ఎక్కువ నవలల మధ్య పంచడం కానీ తానా నిర్ణయం ప్రకారం జరుగుతుంది.**
- **బహుమతికి ఎంపికైన నవల మొదటి రెండు ముద్రణలను, ఇతర పారితోషికం ఏమీ లేకుండా ప్రచురించే హక్కు తానాకు ఉంటుంది.**
- **2019లో బహుమతి పొందినవారు ఈ పోటీలో పాల్గొనరాదు.**

---

**రచనలు అందవలసిన ఆఖరు తేది: 15 ఏప్రిల్ 2021**

---


*రచనలు పంపవలసిన చిరునామా*

**అక్షర క్రియేటర్స్, ఎజి-2,**
**'ఎ' బ్లాక్, మాతృశ్రీ అపార్ట్‌మెంట్స్,**
**హైదర్‌గూడ, హైదరాబాద్-500029.**

*ఇతర వివరాలకు సంప్రదించండి*

**ఫోన్స్: 98493 10560**
**040-2970 1939**
**Email: 2021tananovel@gmail.com**

**జయశేఖర్ తాళ్లూరి**
తానా అధ్యక్షులు

**జంపాల చౌదరి**
కార్యక్రమ నిర్వాహకులు

**చంద్ర కన్నెగంటి**
తానా ప్రచురణల కమిటీ అధ్యక్షులు

### తానా - మంచి పుస్తకం ఆధ్వర్యంలో

# బాల సాహిత్య రచనల ఆహ్వానం - 2021

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) తెలుగు భాష సంరక్షణ, పరివ్యాప్తి కోసం వివిధ సాహిత్య కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా పిల్లలు చదువుకునే పుస్తకాలను రాసే రచయితలను ప్రోత్సహించడం కోసం బాలసాహిత్య రచనల పోటీ – 2021ని మంచి పుస్తకం (హైదరాబాద్) సంస్థతో కలిసి నిర్వహిస్తోంది.

**యాభై వేల రూపాయలు బహుమతిగా గల ఈ పోటీలు కింద వివరించిన పద్ధతిలో జరుగుతాయి.**

**రూపం:** నవల, సచిత్ర నవల లేదా కామిక్ స్ట్రిప్/ గ్రాఫిక్ నవల, కథా గుచ్ఛం (ఇందులోని పాత్రలు మారకుండా కథలు స్వతంత్ర ఎపిసోడ్‌లలాగా ఉండాలి).

**అంశం:** ఆధునిక సాహస, హాస్య, కాల్పనిక విజ్ఞాన (modern day adventure, humour and science fiction), సమకాలీన సమాజంలో కౌమార వయస్సు బాలలు (coming of age).

**ఉద్దేశం:** పిల్లల్లో పఠనాసక్తిని, పుస్తకాలు చదవటాన్ని, పుస్తకాల పట్ల ఇష్టాన్ని పెంపొందించడం.

**బహుమతులు:** పదివేల రూపాయల చొప్పున అయిదు బహుమతులు.

### నియమ నిబంధనలు

1. **2021 మార్చి 31 లోపు అందేలా రచనలు పంపాలి.**
   యూనికోడ్/ అను ఫాంట్‌లలో టైపు చేసిన ప్రతులను పంపించాలనుకున్న వాళ్లు **info@manchipustakam.in**కి పంపించాలి. రాతప్రతి పంపించినప్పుడు పోస్టల్ ఆలస్యానికి, చేరకపోవటానికి బాధ్యత మాదికాదు.
2. ఈ రచన తమ స్వతంత్ర రచన అని, దేనికీ అనుసరణ, అనువాదం కాదని, ప్రచురణ/ పరిశీలనార్థం ఎవరికీ పంపించి ఉండ లేదనీ, ఇంతకుముందు ఎక్కడా ప్రచురితం కాలేదనీ పేర్కొంటూ హామీపత్రాన్ని తప్పనిసరిగా జతపరిచి పంపించాలి.
3. రచన కనీసం 10వేల పదాలు ఉండాలి. రచన పిల్లలను ఆకట్టుకొని, వారిచేత చదివించేదిగా ఉండాలి. గ్రాఫిక్ నవలలు తక్కువ నిడివితో ఉండవచ్చు.
4. పోటీకి పంపించే ప్రతి మీద మీ పేరు ఎక్కడా ఉండకూడదు. కవరింగ్ లెటర్ మీద ఉంటే చాలు. పోటీకి వచ్చిన ప్రతులకు కోడ్ నంబరు ఇచ్చి ఎంపిక నిమిత్తం జడ్జీలకు అందజేస్తాం.
5. 2021 ఏప్రిల్ 30 నాటికి విజేతలను ప్రకటిస్తాం.
6. బహుమతికి ఎంపిక అయిన రచనలను తానా – మంచి పుస్తకం కలిసి ప్రచురిస్తాయి. రచయితకు 12 ముద్రిత ప్రతులను అందచేస్తాం. బహుమతికి ఎంపిక అయిన రచనల ప్రచురణకు కాపీరైటు తానాకి ఉంటుంది. రచనలకు తగిన బొమ్మలు వేయించి, ప్రచురణకు అవసరమైనట్లుగా సవరించి ప్రచురించే బాధ్యత, అధికారం ప్రచురణకర్తలకు ఉంటుంది. సచిత్ర నవలలు, కామిక్ స్ట్రిప్/గ్రాఫిక్ నవలలు బహుమతికి ఎంపికైన పక్షంలో బొమ్మలకుగాను అదనపు పారితోషికం ఉంటుంది.
7. పోటీపై మరిన్ని వివరాలకు **పి. భాగ్యలక్ష్మికి 94907 46614, వాసిరెడ్డి నవీన్ 98493 10560**కి ఫోన్ చెయ్యండి.
8. నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు. వివాదాలన్నింటినీ మేరీల్యాండ్ న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.

### సూచనలు

1. ఈ పోటీలు ప్రధానంగా పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించడం కోసం కాబట్టి భాష సరళంగా, చదివించేదిగా ఉండాలి. ప్రబోధాత్మకంగా ఉండాల్సిన అవసరం లేదు.
2. రచనలు పిల్లల ఊహాశక్తిని, సృజనాత్మకతను పెంపొందించేవిగా ఉండాలి.
3. సందర్భంలో తప్పనిసరి అయితే మినహాయించి ఇంగ్లీషు పదాలను ఉపయోగించకుండా ఉంటే మంచిది.

రచనలు పంపించవలసిన చిరునామా

**మంచి పుస్తకం, 12-13-439, వీధి నెం. 1, తార్నాక, సికింద్రాబాదు 500017.**

**Email: info@manchipustakam.in**

**పి. భాగ్యలక్ష్మి**
మంచి పుస్తకం

**కన్నెగంటి చంద్ర**
తానా ప్రచురణల కమిటీ ఛైర్మన్

**జంపాల చౌదరి**
కార్యక్రమ నిర్వాహకులు

**జయశేఖర్ తాళ్లూరి**
తానా అధ్యక్షులు

# Enjoy Araku Boomi Instant Coffee

- **Arabica Beans from Araku Valley**
- **Award Winning Beans**
- **Quality Highly Ranked by Specialty Coffee Association**
- **No Chicory. 100% Pure Coffee**
- **Tastes like Filter Coffee**

**Available at your local Indian stores.**

araku
boomi
instant
coffee




wecare@boomicoffee.com
boomicoffee.com

*Deetya Thogarucheeti*

*6th grader*
*Lakewood Elementary School*
*Modesto, CA*



# Follow the Money




I was watching cartoons in the living room when my dad burst in, yelling, "Amelia! Look at the news! Look at the news!"

I nearly fell off the couch. "Um, yeah, ok," I said, fumbling for the remote. I clicked a button, and our town's news anchor, Sarah Berry, came on the screen.

"Today is a tragic day, folks. According to my sources, famous philanthropist/entrepreneur Percy Whittaker passed away in his sleep last night due to a malfunction in his RV's air filter. He is best known for his restaurant, Umami, which, through his generous spirit, gave free food to the homeless and held fundraisers for other charitable causes. He is survived by his son, daughter-in-law, and his granddaughter Amelia."

I clicked the off button, but kept staring at the screen. "What does this mean?" I said softly.

"It means Grandpa Percy is dead!" my dad exclaimed.

"And you're happy?" I said, horrified.

My dad changed his expression. "No! I mean, Grandpa Percy is dead. But…"

"But?" I asked.

"He left us $6.7 billion!"

I jumped up. "No way!" I yelled.

"Um, yes way! We are going to be rich!"

My mom walked into the room with a paper in her hand. "Wait a sec. It says here he's leaving it to Amelia."

"What? Let me see that." My dad grabbed the paper. "Sweet corn and beans, you're right! But…"

"I get the money! Is that even legal?" I was shocked.

"Um, apparently so!"

"What are we going to do?"

"It's okay," my dad said, "I doubt it'll make a difference in anything." He was too cheerful to let a small hiccup sway him.

"Amelia?" my mom asked softly. "Grandpa Percy also left this for you." She handed me a thick envelope. I stared at it, bewildered. I sure hope Grandpa didn't lick this, I thought, as I finally managed to pry it open. Inside was a letter, which I unfolded and smoothed out the creases. I glanced at Mom before reading it silently.

Dear Amelia, it began, If you are reading this, I am probably dead. Don't worry, I am ready for this, and I know you are too. The reason I left all that money to you is because of something I told you a very long time ago. When you were just five years old and you wouldn't go to bed.

I searched my mind, when one small little memory came to me.

I was in bed. "Tell another story, Grandpa," I giggled. "Well, you've already had three. But I suppose I could tell one more," he replied.

"Once upon a time," he began, "there was a girl. Her name was Amelia, and she went to bed."

"Hey! That's a fake story!" I exclaimed, laughing. "You are very smart, grandpa. Tell another one!"

"Oh-ho-ho, I'm not the smart one. Kids are smarter than adults. We are blinded with the desire of money, and power, that we forget what life is really worth. Kids truly know."

I blinked tears out of my eyes and kept reading.

You must stay strong. Use this money, not for your own personal gain. You may dedicate a portion of it to yourself, but I trust that my amazing granddaughter will find the most charitable cause to donate to.

Love, Grandpa.

P.S. Guess what? You also get my jet!

I looked up. "Wait a sec, I get his jet?"

*

Mr. Whittaker waited for his daughter to walk out of the room before turning to his wife.

"This is getting out of hand," he said, and Mrs. Whittaker nodded. Suddenly, he had a proposition.

"I have an idea ! What if we plan an elaborate scheme to get the money for ourselves? I mean, clearly my father was a little bonkers when he wrote the will. Who leaves $6.7 billion and a jet to an 11 year old?"

Mrs. Whittaker was taken aback. "To be honest, that sounds kind of criminal," she replied, "but you're right. Amelia is too young to know just how precious this inheritance is. But my only question is, what are we going to do?"

Mr. Whittaker scratched his head. "I don't know," he admitted. He racked his brain for ideas, when he found the perfect one.

"Well, I watched this movie once," he began. Suddenly, they both turned to each other.

"Ocean's Eleven!" they said at the same time.

*

I sighed. I had thought, at first, having $6.7 billion wouldn't be that hard. But by now, I had already made three phone calls to the bank, drawn five plans for how I could spend the money, and searched the Internet eight times for charitable

causes.

"Knock-knock!" my mom said at the door. "You look tired!"

"Yeah, I'm just really confused about this money."

She walked over to me. "It seems like you need a money manager. You know, I dabble-"

"Oh my goodness, you're right!" I jumped up. "I do need a money manager! And I know exactly who it should be!"

"Me?" my mother asked, her eyes gleaming.

"You? No," I scoffed. "Murphy!"

"Murphy? You mean that geeky friend of yours who prefers celery sticks over jello?"

"Mom! Murphy's awesome! And besides, she's not geeky anymore. She went to business camp to learn how to be a money manager and now she's all adult-y and business-y!" I grabbed my phone, dialed Murphy, and sashayed out of the room, my voice trailing. "Guess what, Murphy! I have the perfect opportunity for you!"

*

Mr. Whittaker stood outside, covering his face with his hand. He had been at the Little Town Private Airport for two hours now to help me prep the jet.

"Ugh," he said aloud. "Amelia, why are we doing this?"

"Because," I retorted, "I'm going to Yemen, Asia."

"But why?" her dad whined.

I rolled my eyes. "I'm trying to help people!" I snapped. "Some people don't have clean water from a faucet like you do! They catch cholera from dirty water and die! So stop acting like a baby and be more like a dad!"

Before we could argue more, a man in a neon orange vest came up to them and said to me, "The jet's ready."

I thanked him and walked up the stairs. When I got to the last step, however, I turned around and waved goodbye to my dad. Mr. Whittaker waved back, fake-smiling. I walked in, and Mr. Whittaker reverted back to his sneer.

*

A few yards away, Mrs. Whittaker and Murphy were talking.

"So, I hear you're a fancy businesswoman now," Mrs. Whittaker said, smoothing down her



pantsuit.

"So they say," Murphy replied, not even bothering to look at Mrs. Whittaker as she filed her nails into a sharp point.

Mrs. Whittaker had had enough of this. She grabbed Murphy by the shoulder and whispered into her ear. "Now, listen here. I'm here to make a deal. So you better listen, or face the consequences."

Murphy finally looked up. "Oh, nice pantsuit!" she exclaimed.

"Oh, you like it? I made it myself!" Mrs. Whittaker replied enthusiastically. "Now how about we make a deal?"

"Mmm, I might be amenable. Maybe make some of those pantsuits for me, and I could do what you want," Murphy responded. "By the way, what even is it that you want?"

Mrs. Whittaker sighed. "Oh, you know, just a tiny favor. All you have to do is watch Amelia and relay all the important details about her bank account and her actions regarding money."

"You mean spy on my best friend!" Murphy blurted. "NEVER!"

"Shhh!" Mrs. Whittaker whispered, looking around nervously, before realizing that I was already in the plane. She resumed the conversation.

"Oh, that's such a shame," she agonized. "I just received a shipment from Indonesia. Cashmere, you see, and I was saving it just for you…"

Murphy looked torn. She looked at the plane, then Mrs. Whittaker, then the plane, before she stopped at Mrs. Whittaker.

"Fine," she growled. "But you better stick by your word. And no fakes, either. I can tell fake cashmere from real cashmere with my eyes closed."

Suddenly, I popped my head outside. "Mom!" I shouted. "Stop bothering Murphy! And Murphy, get on here! We're leaving soon!"

Murphy yelled back that she was coming, and as soon as my head disappeared out of the doorway, Mrs. Whittaker smiled at Murphy, and they shook hands. Murphy ran to the jet, while Mrs. Whittaker walked over to Mr. Whittaker.

"Our plan is working perfectly," she told him. "Murphy's spying on Amelia. We'll have her bank account password in no time."

"Wouldn't have it been easier if we had asked Amelia for her bank account password?" Mr. Whittaker replied.

"Oh my goodness, you're right," Mrs. Whittaker realized. "But let's evil-laugh anyway."

"Muahahahaha!" Mr. Whittaker laughed, rubbing his hands together nefariously. Mrs. Whittaker did the same thing.

❊

As I snacked on some salted peanuts, I couldn't help but wonder what was wrong with Murphy. A private jet was Murphy's dream! But all Murphy did was just lounge on the couch watching TV and avoiding my gaze, like she was hiding something from me. Suddenly, Murphy's voice snapped me out of my thoughts.

"Guess what?" she exclaimed. "I found this awesome room! It's full of art supplies!"

"Art supplies?" I asked. "Odd. But let's go check it out anyway!"

We skipped out of the room. Murphy's fine, I thought. See?

❊

Kristen had known Amelia for a very long time now. After all, they were best friends. Kristen had always thought of Amelia as a quiet and grateful girl with principles. She was the perfect granddaughter to someone like as Percy Whittaker. But now that he was gone, Kristen was worried. She was worried that Amelia would let all that money go to her head. She was heading over to Amelia's house now, and she resolved to keep Amelia sane, because she knew what money could do to people. She opened the door of Amelia's house without knocking, because Amelia could always sense Kristen coming. But she wasn't greeted with the enthusiastic greeting she always got. Instead, she heard low whispers coming from the living room.

"Shh, John! Someone could hear you!" Kristen heard Mrs. Whittaker murmur. Kristen

flattened herself against the wall outside of the living room and listened.

"If we are going to carry this out before Amelia comes back from Yemen, we have to move quickly," Mr. Whittaker said. "Remember, once Murphy relays the bank account password, we have to go to the bank and move the money into our account."

Yemen? Kristen thought. In Asia? Why is Amelia going there? And why would Murphy, our best friend, relay a password?

"Nice job getting Murphy to spy for us." Mr. Whittaker grinned evilly. "That girl is so gullible. Cashmere pantsuits?"

Murphy is spying on Amelia! Kristen's fists clenched. I am going to kill her!

"I know," Mrs. Whittaker agreed. "And Amelia is going all the way to Yemen with her. To bring clean water to the poor, can you believe it? Instead of giving her precious parents the money, she's giving it to the poor."

Wait a sec. Kristen pondered this. Amelia's parents are trying to steal Amelia's inheritance! I was wrong! I shouldn't have suspected Amelia! I should have suspected her parents!

She had to do something. She whipped around, much to the surprise of Mr. and Mrs. Whittaker, and yelled, "You're not stealing the inheritance on my watch!" She managed to grab the phone out of Mrs. Whittaker's hands. "And you're not getting the account password anytime soon!" she growled. "I'm calling Amelia!" The parents were too shocked to respond.

Kristen dialed Amelia, but got voicemail. "Oh, she's already in Yemen. There's definitely no cell service!" She whipped around to the adults, who were cowering behind her.

"You're staying here, until Amelia comes, and you better pray I'll go easy on you," she hissed. Mrs. Whittaker whimpered.

In about fifteen minutes, Kristen had duct-taped them to a chair, called her parents to say she was sleeping over at Amelia's, and had started making grilled cheese sandwiches.

As Mrs. Whittaker inhaled the scent, Mr. Whittaker was trying to wriggle out of his duct-tape trap. But when Kristen turned around, they both hummed nonchalantly.

"You're not getting any of these, you know," Kristen muttered. "Awwww," Mrs. Whittaker complained, before Mr. Whittaker kicked her. But this caused Mr. Whittaker's chair to fall over, along with Mrs. Whittaker's chair. All the ruckus made Kristen turn around again.

"Oh my goodness, seriously?" Kristen glared at them as she untangled the mess of duct tape they were in. "How am I ever going to spend three days with you guys until Amelia comes back?"

- THREE DAYS LATER-

Kristen mopped her forehead, but kept scrubbing the kitchen counter. After she had tired of grilled cheese for breakfast, lunch, and dinner, she had decided to let Mrs. Whittaker make something. Little did she know that Mrs. Whittaker was going to make her "signature chicken pot pie," which involved three cups of flour used and seven cups spilled. Unfortunately, Mrs. Whittaker decided to use that formula for every ingredient. Well, at least Amelia's coming today, she told herself. Then I can finally get away from these dummies. She looked back at Mr. and Mrs. Whittaker, who were trying to free themselves by bulging their tiny muscles. Ugh. Kristen shook her head.

All of a sudden, the doorbell rang. "Oh, thank goodness! Amelia's here! I'm freeeee!" Kristen ran towards the door, and opened it.

"Kristen? What are you doing here?" I asked, bewildered. Murphy walked up next to me.

"Murphy," Kristen growled. "I'll tell you what I'm doing here! Come on!" Murphy and I followed her into the kitchen, where Mr. and Mrs. Whittaker were duct-taped to the chairs.

"Mom? Dad? What's going on?" I was shocked.

Kristen put her hands on her hips. "I caught these two whispering about a plan to get their hands on your bank account password and transfer all the money into theirs!"

"What?" I scoffed. "That's not possible. I never told them the bank account password. The only people who know the password are me, the bank, and…" I whirled around.

"Murphy?! How could you?" Murphy cowered under my glare. "You're fired!"

"I'm sorry-they offered me cashmere pantsuits!" Murphy turned around and ran out the door.

I turned back to my parents. "Mom? Dad? I am so disappointed in you! I really thought you knew what Grandpa really wanted!" I fled to my room.

Kristen sighed. "You two are like cartoon villains: you're weird, evil, and don't know anything at all." She unwrapped the duct tape.

❇

I walked towards the bench Murphy was sitting on, put my hands in my pockets, and breathed in the fresh autumn air.

"Thank you for coming," she began. "I just wanted to say sorry. I was selfish, greedy, and I let money get in the way of our friendship."

"It's okay." Amelia shifted. "I'm just sad that my parents are so blinded with their greed. They're totally different people now. I just want it to go back to how it used to, when we were fine, and we only ever had brushes with money when we visited Grandpa."

"You know, I might have an idea for that," Murphy remarked. "So here's the plan."

❇

Mr. and Mrs. Whittaker had just closed their eyes to sleep when they heard a low moan. "Oooooh," a deep voice said. "Oooooh!"

"Um, hello?" Mr. Whittaker called out into the darkness. Suddenly, he saw a white silhouette against the darkness. "Who are you?"

"I… am your father!" The white silhouette whipped around, revealing the ghostly, transparent figure of Percy Whittaker.

Mrs. Whittaker screamed. "Oh, um, wait! I'm not going to kill you or anything! I just want to talk to you," the ghost reassured her. Mrs. Whittaker took a few deep breaths.

"Well, hello, my children," the ghost began. "I thought I would never have to go back to Earth again. But I was wrong."

"Son," Percy Whittaker said, turning to Mr. Whittaker, "I raised you to know the importance of charity and generosity. I raised you not to let money, or greed, or power blind you. You, of all people, should've known that money doesn't buy happiness. But you went astray. You scorned Amelia for using the money to help people that were less fortunate than us." The ghost moved closer. "You broke my trust in you."

He turned to Mrs. Whittaker. "And you. I must say I didn't have much trust in you, but I never expected you to do this! Bribe an innocent child to spy on her best friend so you could steal from her? And your own daughter too!"

"Do you know what I wrote in that envelope? To Amelia? I told her that she had to stay strong, and that she knew inside what she should use that money for. And that was why I left it to her, not you. You betrayed me. What do you have to say for yourselves?"

Mr. Whittaker cleared his throat. "I'm-I'm sorry, Dad. You're right in every single way. We were blinded by greed, and we sure didn't set a good example for Amelia. Family is more important than money."

The ghost nodded. "You're absolutely right. Now, go back to bed. I can't go 'up there' with people watching, and it's movie night. I'm not missing Casablanca!"

Mr. and Mrs. Whittaker chuckled, and went back to sleep.


After I decided it was safe, I threw off the bed sheet I was wearing, and stepped off my stilts. I then carried these outside, where Murphy was standing.

"Did it work?" Murphy questioned. "Did they believe you were Grandpa Percy?"

I lugged the heavy stilts into the closet and smiled. "Yep! Nothing's more important than family."



**Prardhana Madiraju**
*Senior Intermediate*
*St. Francis Junior College for Women*
*Secunderabad*



# A Mother's Kiss

*Meet the darkness, the eyes opened to,*
*To greet the dazzle did they beseech,*
*So greatly protected and nurtured,*
*Hath been that cot in the soil beneath.*

*The bright sky out there was devoured,*
*By the majestic cloud with respect due,*
*The yellow, once shaded, now altered-*
*The vault above to a darker hue.*

*The cloud peered at the tot in the soil,*
*Feeling a motherly love - hitherto unknown,*
*The wind went by caressing ever so gently,*
*That little seed, not long back sown.*

*The engulfed loam was now tearing open,*
*Followed by it was a blaring thunder strike,*
*But now I see, but now I wonder,*
*Hath there ever been a born*
*without a mother's cry?*

*A cry so painful yet, wonderful,*
*A bliss, a happiness so profound,*
*The cloud shedded droplets were*
*now gushing down,*
*Like a mother's call did they sound?*

*With the tear drops touching the ground,*
*The most endeared the skies earned,*
*The light now open to those blinking eyes,*
*The commence of a new living to this world.*

*Once again hath the winds come by,*
*Hugging the new one to them closely,*
*The cold air was suddenly replaced,*
*By a warmth so fond, so motherly.*

*The sky now seeing the new for the first,*
*Coloured itself with all seven,*
*How less could this be to a mother's kiss?*
*Says the Almighty, says all heaven!!*




OUR SERVICES

- USA VISITOR INSURANCE
- INTERNATIONAL TRAVEL INSURANCE
- SCHENGEN / EUROPE INSURANCE
- TRIP CANCELLATION INSURANCE
- INTERNATIONAL STUDENT INSURANCE
- NEW IMMIGRANT INSURANCE



MURALI TALLURI
FOUNDER
+1 (512) 917-8686
murali@visitorsplaza.com

VISITORS PLAZA
Visitors Medical Insurance Experts

www.visitorsplaza.com | info@visitorsplaza.com
1.800.610.2567

ఎన్నో

## ప్రయాణ జ్ఞాపకాలు

# ఒకానొక బంగారపు కాలం

నా చిన్నప్పుడెప్పుడో ఒక మారుమూల పల్లెటూళ్లో ఆ పొద్దుటపూట జనం బాగా వున్న ఆ గుళ్లోకెళ్లేను.

కాట్రాక్టు ఆపరేషన్ చేయించుకుని ఒక కన్నుకి నల్లగుడ్డ కట్టుకున్న డెబ్భైయేళ్ల పెద్దావిడ కృష్ణుడి విగ్రహాన్ని చాలా దగ్గర్నించి చూస్తా శ్రద్ధగా దణ్ణం పెట్టుకున్నాక తెచ్చిన పూలసజ్జలో ఎర్రమందార పువ్వుని ఆ దేవుడి పాదాల దగ్గ రెట్టేక, “నువ్వే కాపాడాలి నాయనా...” అంటా ఆ పాదాల్ని కళ్లకద్దుకుంటున్నప్పుడు కళ్లల్లోంచి నీళ్లు...

పక్కళ్తునించెళ్తున్న పూజారిగారితో... “రెండో కంటితో దేవుణ్ని చూళ్లేకపోతన్నానయ్యా...” అంటా కొంగుతో కన్నీళ్లని తుడుచుకుంటుంది.

అరటిపండు ప్రసాదం ఇచ్చిన పూజారిగారు, “రేపు లయన్స్ క్లబ్బువాళ్లు అద్దాలిచ్చేకా వచ్చి శుభ్రంగా చూసు కుందూగాని... బాధపడకు,” అంటుండగా ఎవరో పిలిస్తే అటెళ్లేరు.

ఆమె వెనక్కి తిరుగుతూనే దణ్ణం పెట్టు కుంటా అడుగు ముందుకేస్తుంటే... మనవరా లనుకుంటా వచ్చి, చెయ్యి పట్టుకు తీసు కెళ్తుంది.

నాకు ఆశ్చర్యమేసిందేంటంటే... ఆ కృష్ణుడి విగ్రహం ఎన్టీ రామారావుది. పూర్తిగా ఆయన పోలికలే .

నేనేమైనా పొరపాటు పడతన్నానా అని దగ్గరకెళ్లి చూస్తే...

ఓ పట్టాన మరిచిపోయే రూపమా అది?

...కళ్లల్లోంచి అంత గమ్మున చెరిగిపోయే అందమా అది?...

ఎన్టీఆరే.

బయటికొచ్చేను. దర్శనం చేసుకుని రావిచెట్టు కింద మెట్లమీద కూర్చుని కొబ్బరిచిప్ప కొట్టుకుని ముక్కలు తింటున్న ఒకాయన్తో ఆ కృష్ణుడి విగ్రహం పూర్తిగా ఎన్టీవోడి రూపురేఖలున్నాయి కదా... అన్నాను.

సీరియస్‌గా నన్ను చూసి, “కాదు మా కిష్టుడు,” అనేసి సగం కొట్టిన కొబ్బరిచిప్ప చేతిలో పెట్టి వెళ్లిపోయేడాయన. ఆపి ఇంకో మాటంటే రెండు బాదేలాగున్నాడు.






నటన ఏ స్థాయిలో ఉంటుందో... అభిమానం ఎంతవరకు వెళ్తుందో నిరూపించిన సందర్భం అది. దానికి పరాకాష్టగా నిలిచేరు అద్భుత నటుడు రామారావుగారు.

రామారావుని కృష్ణుడిగా చూడ్డానికి ఊళ్ల నుంచి రెండెడ్ల బళ్లు కట్టుకుని వచ్చేవారని చెప్పుకునేవారు నా చిన్నప్పుడు. ఆయన తెరమీద కనబడితే కర్పూర నీరాజనాలు పట్టేవారని అనుకునేవారు మా వూళ్లల్లో.

నిజంగా కృష్ణుడు, రాముడు పొరపాటున ప్రత్యక్షమైనా... మా ఎన్టీవోడిలా లేరు... పక్కకి జరుగెహె... అని విసుక్కునేంత అభిమానం.

పౌరాణిక పాత్రలకి రామారావుగారే బెంచ్‌మార్కు. అందుకే ఆయనకే ఫస్ట మార్కు.

జనం అభిమానించడం మొదలెడితే దాచుకోరు. దాచుకోలేరు. గుండెల్లో సింహాసనం వేసి కూర్చోబెట్టే స్తారు. గుడి కట్టేస్తారు.

తమిళ హీరో ఎమ్జీయార్ చనిపోయినప్పుడు ఆయన లేడన్న చేదు నిజం జీర్ణం కాలేదంట ఆయన భక్తులకి. తమ అభిమాన నటుడ్ని చివరిసారి చూడ్డానికి తమిళనాడులో ఎక్కడెక్కణ్ణించో వచ్చిన జనాలు గుండెలు బాదుకుంటూ కన్నీరు మున్నీరయ్యారు. ఇసకేస్తే రాలనంత జనాలు ఎమ్జీయార్ అంతిమ యాత్రలో వేదన ఎలా ఉంటుందో ప్రపంచానికి చెప్పేరు. కన్నీళ్లతో నానిపోయిన కడపటి చూపుల్ని ఎవరూ అంత తేలిగ్గా మర్చిపోలేరు.

పురచ్చితలైవి జయలలిత ఆసుపత్రిలో ఉండ గానే వందలాది అభిమానులు తిండీతిప్పల్లేకండా రాత్రీ పగలు అక్కడే కలతిరిగారు. ఆవేదనతో ఆందో ళనతో అమ్మ గురించి భయపడక్కర్లేదన్న శుభవార్త వినిపిస్తారేమో ననే ఆశతో. అమ్మ ఇక లేదని తెల్సిన క్షణాల్ని మాటల్లో చెప్పలేం. ఆమె శాశ్వతంగా దూరమై నప్పుడు, మా అమ్మ చనిపోవడమేంటి... మెరీనా బీచ్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు... అమ్మ పోయిం దని ఇంకోసారి అంటే ఊరుకునేది లేదు... అని వాదించేరంట. అమ్మ మనల్నీ, ఊపిర్నీ వదిలేసిందని




సేలంలో ఉన్న ది మోడరన్ థియేటర్స్ (స్టూడియోస్)

నమ్మిన చాలామంది బాధని తట్టుకోలేక గుండెలు పగిలి చనిపోయేరు. పేపర్లో చదివేం, టీవీల్లో చూసేం.

ఓ సినేమాలో గమ్మత్తైన మేనరిజమ్‌తో సూపర్ స్టార్ రజనీకాంత్ కాశీతువ్వాలు వాడేరు. సినిమా రిలీజ్ తర్వాత ఆ తువ్వాళ్లకి విపరీతమైన డిమేండ్. ఎక్కడ చూసినా తలైవర్ రజనీకాంత్‌లాగ కాశీ తువ్వాలు చుట్టుకుని ఆయన మేనరిజాన్ని ఇమిటేట్ చేస్తా తిరిగే వోరంట కుర్రకారు. రజనీకాంత్ ఎంట్రీ సీనప్పుడు తెర మీద జల్లడానికి గుట్టలు గుట్టలు పూలతో రెడీగా ఉన్న అభిమానుల్ని అందరం చూశాం. గబ్బర్‌సింగ్ సినిమాలో పవన్‌కళ్యాణికీ ఇలాగే జీరిగింది. ఆ కాశీ తువ్వాలు సినేమా కంటే ఎక్కువ పాపులరైంది.

బాధగా ఉన్నప్పుడు సినేమా. సంతోషంలో సినేమా. ఏమీ తోచనప్పుడు సినేమా. పండగంటే సినేమా. పరీక్షలైపోతే సినేమా. నలుగురు కలిస్తే సినేమా. బావుందని టాక్ వినిపిస్తే మంచి ఎంటర్ టైన్‌మెంట్ కోసం సినేమా. బాలేదని జనాలు పెదవి విరిస్తే ఎందుకు బాగోలేదో తెలుసుకోవాలన్న ఆసక్తితో సినేమా. మొదటిరోజు గోలాగందరగోళంలో చూడా లనే ఇంట్రెస్ట్‌తో సినేమా. రేప్పొద్దున్న సినేమా రిలీజ్ అనగా అభిమాన హీరో కటౌట్లు కట్టి... దండలేసి... డప్పుల మీద దరువేసి... ఆ దరువుకి చిందేసి తరవాత ఈలలేసుకుంటా గోలగా కేకలేసుకుంటా సినేమా...

మనకీ సినేమాకీ అంత బంధుత్వం వుంది మరి. వయసు పెరిగిపోవచ్చు... ఉన్న ఊర్నించి పొట్ట చేత్తో పట్టుకుని ఎక్కడికైనా వెళ్లిపోయుండొచ్చు... బాధ్యతల్లో మునిగిపోయుండొచ్చు... కానీ ఆ సినేమాతో బంధుత్వం మాత్రం ఎప్పటికీ చెక్కుచెదరదు.

కేవలం తెరమీద సెకనుకి 24 ఫ్రేములతో బొమ్మ ఆడితే అద్భుతంగా తీసుకునే ప్రేక్షకులకి సినేమా ఒకటే తెల్సు. సినిమా గురించి అసలేం తెలీదు. ఆ స్టార్స్ అసలు ఎలా ఉంటారో తెలియదు. మనం నేల మీదుంటే తారలు ఎక్కడో ఆకాశంలో ఉన్నట్టు- మన వెండితెర తారలు ఎక్కడో దూరంగా... స్టూడియో నాలుగ్గోడల మధ్యా ఉంటారు. అది కూడా మద్రాసులో. అప్పట్లో సినేమా గురించి మామూలు


దర్శకులు సి. పుల్లయ్య


ఎన్.టి. రామారావు


అక్కినేని నాగేశ్వరరావు

జనాలెవరికీ ఏమీ తెలిసేవికాదు. ఏదో ఓసారి పేపర్లో వార్త. సినేమా వచ్చిందంటే వచ్చిందనుకోవడమే. సినేమాలన్నీ స్టూడియోల్లోనే తయారయ్యేవి. ఆ స్టూడియోల్లోపలే అన్నీనంట. రకరకాల లోకాలూ పట్టణాలూ... కాలనీలు... పాత సామ్రాజ్యాల కోటలు... ఇంద్రభవనాలు... కూలిపోతున్న గుడిసెలు... గుళ్లూ గోపురాలు... పెరళ్లూ... వాకిళ్లూ... లోగిళ్లు... ఫ్యాక్టరీలు... స్వర్గనరకాలు... సినేమాకి ఏది అవసరమైతే అది అతి తక్కువకాలంలోనే స్టూడియో ఫ్లోర్లలోకి వచ్చి వాలిపోయేవంట.

ఎన్నో వందల కుటుంబాలు ఈ పనిలో రోజులకి రోజులు రాత్రి తెల్లావార్లూ పన్చేసి సెట్స్ వేసేవోళ్లంట. ఇంచుమించు ప్రతి సినేమాలోనూ ఆడియన్స్‌కి ఓ కొత్త అనుభూతి కలిగించడంలో వాళ్లందరి చెమటకీ ఎంతో ఇంపార్టెన్సుండేది. అలా వాళ్లు సృష్టించిన కొత్త కొత్త లోకాల్లో మన హీరోలు అందాల కథానాయికల్తో కలతిరుగుతా అందమైన ప్రేమాయణాలు సాగిస్తారంట. మేఘాల్లో తేలిపోతా పాటలు పాడుకుంటారంట. గుర్రాలెక్కి గుహ ల్లోపలికెళ్లి అక్కడ్నుంచి పాతాళలోకాలకెళ్లేవోరంట.

ఇలాంటి కలలు కనేవోరు... కథలు అల్లేసుకునేవోరు జనాలు. ఎవడో ఎక్కడో మొలెట్టిన పోచికోలు కబుర్లు నిజాల్లా నోళ్లలో నాన్తుండేవి.

నేను సినేమాల్లోకి వచ్చేక, మద్రాసులో చాలా స్టూడియోల్లో పనిచేసేను.

కొబ్బరికాయ దగ్గర్నుంచి గుమ్మడికాయ వరకు వ్యవహారమంతా స్టూడియోల్లో నాలుగ్గోడల మధ్య, బయట జనాలకి ఒక్క విషయం కూడా పొక్కకుండా గుట్టుగా జరిగిపోయేది సినిమా సంసారం.

ప్రతి స్టూడియోలో షిఫ్టులుగా సినేమా పన్లు జరుగుతా వుండేవి. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడం సినేమాలు మద్రాసులోనే జరిగేవి. సినిమా మీద ఆధారపడ్డ ప్రతి ఒక్కరికీ చేతినిండా పని.

అలా వందలమందికి నీడనిచ్చే మహావృక్షాల్లా ఉండేవా స్టూడియోలు. ఎన్నో కుటుంబాలు ఆనందంగా కడుపునిండా అన్నం తినేలా ఎప్పటికప్పుడు పని కల్పిస్తూ ఉండేవి.

ఒకటా రెండా... ఎన్ని స్టూడియోలు...

జెమినీ స్టూడియోస్... తెలుగువాళ్లకి బాగా తెలిసిన పేరు ఇది. ఇద్దరు పిల్లలు బూరాలు పైకెత్తి ఊదుతున్న గుర్తు ఉన్న స్టూడియో ఇది. దక్షిణ భారత దేశానికి గర్వకారణాలుగా చెప్పుకోదగ్గ చంద్రలేఖ, అవ్వయ్యార్ లాంటి ఎన్నో గొప్ప సినేమాలు ఈ స్టూడియోలోనే తయారయినియ్యి. 'మోషన్ పిక్చర్స్ కంబైన్' అనే పేరుతో మొదలెట్టిన ఈ స్టూడియోని ఎస్ఎస్ వాసన్‌గారు కొనేసి, జెమినీ స్టూడియోస్ అని పేరు మార్చేరు. సంగీత దర్శకులు శ్రీ సత్యం, రాజన్ నాగేంద్రద్వయం వంటి అనేకులు ఎన్నో రికార్డింగులు, రీరికార్డింగులూ చేసేరిందులో. మౌంట్ రోడ్‌కి ఇదో ల్యాండ్ మార్క్.

మౌంట్ రోడ్ నుంచి అలా ఆర్కాట్ రోడ్‌కి వెళ్తే, శారదా స్టూడియోస్. పారామౌంట్ పేరుతో మొదలై, తరువాత మెజెస్టిక్ స్టూడియోగా మారి... మళ్లీ శారద స్టూడియోగా స్థిరపడింది. బయట నుంచి చూస్తేనే ఏదో మరోలోకానికి వెళ్తున్న అనుభూతి కలుగుతుండేది. అవుడ్డోర్ సెట్టింగ్‌కి కావాల్సిన ఖాళీ స్థలం ఈ స్టూడియోలో బాగా ఉండడం దీని ప్రత్యేకత. సాంకేతికంగా అప్పటికి అందుబాటులో ఉన్న బెస్ట్ టెక్నాలజీని కూడా తెచ్చి అందుబాటులో ఉంచే వాళ్లు స్టూడియో యజమానులు.

భానుమతి రామకృష్ణ దంపతుల సంతానం పేరు భరణి. ఆ అబ్బాయి పేరుతో ఆ జంట అధిపతులుగా భరణి స్టూడియోస్ ఏర్పాటైంది. రచయిత్రి, నటి, గాయని అయిన భానుమతిగారు భర్తతో కలిసి భరణి బ్యానర్ మీద సుమారు ఇరవై సినిమాలు తీసేరు. ఈ స్టూడియోలో చీఫ్ రికార్డిస్టుగా పనిచేసిన శ్రీ వాసన్‌గారిని అందరూ భరణీ వాసన్ అంటారు.

తమిళుల ఆరాధ్య దైవం, ప్రముఖ కథానాయకుడు, తమిళనాడుకి ముఖ్యమంత్రిగా పనిచేసి అపారమైన సేవలు చేసిన ఎంజీ రామచంద్రన్‌కి చెందినది సత్యా స్టూడియోస్. అన్ని స్టూడియోలు ఆర్కాట్ రోడ్లో వుంటే ఇది మాత్రం అడయార్ బ్రిడ్జి రోడ్లో ఉంది. నెప్ట్యూన్ స్టూడియోస్ లిమిటెడ్ పేరుతో మొదట ప్రారంభమైనా తరువాత జూపిటర్ అధినేత సోమసుందరం చేతుల మీదుగా ఎంజీఆర్ తీసుకుని సత్యా స్టూడియోస్ అని పేరు మార్చేరు. ఇన్‌స్పెక్టర్, సంతోషం, మనోహర (తెలుగు) సినిమాలు ఇక్కడే తయారయినియ్యి.

విజయా స్టూడియోస్... ఎన్నో గొప్ప గొప్ప సినిమాలు తెలుగువారికి అందించిన పేరు. స్వర్గీయ వీఎస్ రాఘవన్, రేవతీ స్టూడియోస్ పేరుతో మొదలు పెట్టినా, తరువాత శ్రీ నాగిరెడ్డి స్టూడియోని కొని, విజయా స్టూడియోస్ అని పేరు మార్చి వాహినీ స్టూడియోస్‌తో పాటు నిర్వహించారు శ్రీ రెడ్డిగారు.

స్వర్గీయ గురుదత్ తన *కాగజ్ కె ఫూల్* సినిమాకి కావాల్సిన స్టూడియో వాతావరణాన్ని ఇక్కడే షూట్ చేశారు. తరువాత ఈ స్టూడియో వీనస్ కంబైన్స్‌కి లీజ్‌కి ఇచ్చారు. విజయ, వాహిని అనే రెండు తెలుగు పేర్లతో అనుబంధం ఉన్న స్టూడియో ఇది.

చూడ్డానికి అచ్చం రాజావారి బంగ్లాలాగే ఉండే ఈ వీనస్ స్టూడియోస్ నిజంగా మీర్జాపూర్ రాజా వారిదే. తరువాత దీని పేరు 'శోభనాచల స్టూడియోస్'గా మారింది. ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వర రావు, అంజలీదేవి చేసిన బిగినింగ్ ఫిలిమ్స్ *సీతారామ జననం, మనదేశం, గొల్లభామ, కీలుగుర్రం, సువర్ణ సుందరి, ద్రోహి* లాంటి సినిమాలన్నీ ఇక్కడ తయారైనవే. మణిరత్నం తీసిన *నాయకుడు* సినిమాలో బొంబాయి వీధి సెట్టంతా ఈ స్టూడియోలో వేసిందే. అంత ఖాళీస్థలం ఇక్కడ. అదేంటో ఈ స్టూడియోలో వెలగ చెట్లెక్కువ.

విక్రమ్ స్టూడియోస్... స్వతహాగా ఛాయాగ్రాహకుడు, ఒకనాటి సూపర్‌హిట్ సినిమా *అమరశిల్పి జక్కన్న* ప్రొడ్యూసరూ డైరెక్టరూ అయిన బి.ఎస్. రంగాగారి స్టూడియో ఇది. *వసంతసేన, ప్యార్ కియాతో డర్నా క్యా,* కన్నడంలో *జక్కనాచార్య* మొదలైన ఎన్నో సినిమాలు ఇక్కడే తీశారు.

తెలుగు సినిమాల్లో తొలితరంలో చెప్పుకోదగ్గ దర్శకుడు, నటుడు ఎల్.వి. ప్రసాద్ (అక్కినేని లక్ష్మీ వరప్రసాద్) గారిదీ ప్రసాద్ స్టూడియో. అరుణాచలం రోడ్లో ఉంది. తెలుగులో *ఇల్లాలు,* తమిళంలో *ఎంగిరిందో వందాళ్, మిలన్* (తెలుగు *మూగ మనసులు* సినిమాకి హిందీ వెర్షన్), *గోపీ* లాంటి సినిమాలు ఇక్కడే తీశారు.

తుఫాను, వర్షం కోసం ప్రత్యేక సదుపాయాలున్న స్టూడియో ఏవీఎం స్టూడియోస్. నిర్మాణసంస్థగా, స్టూడియోగా తెలుగువాళ్లకి కూడా ఎన్నో ఆణిముత్యాల్లాంటి సినిమాలు అందించిందీ సంస్థ. బ్యాక్ ప్రొజెక్షన్ కూడా అందుబాటులో ఉందిక్కడ.

ఈ అన్ని సినిమా స్టూడియోల్లోనూ పెద్దది వాహినీ స్టూడియోస్. వాహిని తెలుగుదనానికి పెట్టింది పేరు. తెలుగువాళ్లకి ప్రీతిపాత్రమైన పేరు. ఇక్కడ అత్యధికంగా తొమ్మిది ఫ్లోర్లుండడం విశేషం. బ్యాక్

ప్రొజెక్షన్ చేసుకునేందుకు వసతులున్నాయి.

ప్రపంచం మొత్తం మీద ఎక్కువ సినేమాలు మన దగ్గరే తయారవుతాయంటారు. పైగా మనవే కాదు... మిగతా భాషలవి కూడా.

మంచి షాట్ తీసిన సంతోషాన్ని మిత్రులతో పంచుకున్న సంతోషాలు... ఓ మంచి డైలాగ్ రాసి భుజం తట్టుకున్న ఎన్నో సందర్భాలు... అనుకున్న టైములో పాట కావట్లేదని కంగారుపడ్డ మధ్యాహ్నాలు... షెడ్యూళ్లు కకావికలం అయిపోయిన రోజులు... సినిమా చూసుకుంటూ సంతోషించిన సాయంకాలాలు... మర్నాడు తియ్యాల్సిన సీను గురించి మాటాడ్తా చెట్టుకింద కూర్చున్న రాత్రులు... రిలీజ్ అవుతున్న సినిమా టాక్ ఏంటో అని టెన్షన్ పడుతుంటే, ఆంధ్రలో సూపర్‌హిట్టంట అని చెబితే ప్రతి ఒక్కళ్లూ నా సినిమా అనుకుని ఎంతో పొంగిపోయి తృప్తిగా భోజనం చేసిన రోజులు... ఇలా ఎప్పటికీ ఆకుపచ్చగా నవనవలాడతా వుండేలా మూట కట్టుకున్న ఎన్నో జ్ఞాపకాలు...

అన్నిటికీ ఆ స్టూడియోలే మౌన సాక్ష్యాలు.

సినేమా ఇలా నెమ్మిదిగా తాయితీగా వెళ్తా వుంటే... ఓ కుదుపులాంటి మలుపు 1967లో...

దర్శకుడు కాబోతున్న ఒక కళాకారుడి మెదడులో కొత్తదనం తాలూకు ఒక ఆలోచన మెరిసింది. ఆ కళాకారుడి పేరు శ్రీ బాపు. ఒక వినూత్నమైన ఆలోచనకు సంబంధించిన విజువల్ తెరపైన పడింది. అప్పటివరకు నాలుగు గోడల మధ్య, కృతకమైన వాతావరణంలో... కాస్త ఇరుగ్గా, సహజత్వానికి దూరంగా చిత్రీకరిస్తున్నట్టుడే తెలుగు సినిమాని ప్రకృతి ఒడిలోకి తీస్కెళ్లేరు బాపుగారు. ఆకుపచ్చని పంటచేలు, పిల్ల కాలవలు, చెరువులు, గుళ్లూ గుండాలూ అన్నిటినీ బ్లాకండ్ వైట్‌లో కూడా ఆ సౌందర్యాన్ని తెరపైకి తెచ్చినా మహానుభావుడు, కళాకారుడి హృదయాన్ని తెరపైన చూపించేడు.

బొమ్మలేయడంలో ఓ కొత్త ఒరవడికి నాంది పలికిన బాపుగారు మొట్టమొదటిగా డైరెక్టు చేసిన సినిమా సాక్షి. సూపర్‌స్టార్ కృష్ణ, విజయనిర్మలతో



హైదరాబాదు, జహానుమాలో ఉన్న అజంతా స్టూడియోస్ - ఇందులో 'రహస్యం' సినిమా తీశారు

ఆయన చేసిన అద్భుతమైన సినిమా అది. మొదటి సినిమాతోనే బాపుగారికి మంచి పేరొచ్చింది. 1967 జులై 1న ప్రేక్షకుల్లోకొచ్చిన ఆ సినిమా చూసి ఆ సహజత్వానికి, ఆ తాజాదనానికి, ఆ గోదావరి ప్రాంతంలోని పులిదిండి వూరి అందాలకి పరవశించిపోయేరు జనం. ఖర్చుకి ఖర్చూ తగ్గింది. కొత్తదనానికి కొత్తదనమూ వచ్చింది. సాక్షి సినిమా పూర్తిగా అవుట్ డోర్లో తీసిన మొట్టమొదటి తెలుగు సినిమా. అంతకు ముందు కూడా వెళ్లేవోరుగానీ అప్పుడొకటీ అప్పుడొకటీ..

కానీ రాన్రాను సాక్షి ఒరవడిని ఫాలో అయ్యే సినిమాలు ఎక్కువైపోయినియ్యి. అంటే ఒకరకంగా చెప్పాలంటే సినిమా స్టూడియో ప్రహరీ గోడలు దాటేసి జనంలోకొచ్చేసింది. ఒకప్పుడు ఎప్పుడో ఓసారి కనిపించే స్టార్స్- దీనివల్ల సర్వసాధారణంగా కనిపించడం మొదలెట్టేరు. స్టార్స్ అంటే జనాలకి ఆరాధన అలాగే ఉందిగానీ అద్భుతం అనే ఫీలింగ్ మాత్రం పల్చనైపోయింది.

జనాలకి అన్నీ తెలిసిపోయినియ్యి. ప్రతిదానికీ లాజిక్కులు లాగడం మొదలెట్టేరు జనం. ఇదివరకు రక్తం వచ్చే సీన్లేమైనా ఉంటే, ప్రేక్షకులు దాని నిజానిజాల గురించి ఆలోచించలేదు. దాంట్లో ఫీలింగ్ ఒకటే పట్టుకునేవోరు. కానీ రాన్రాను జనాలకి అది డమ్మీ బ్లడ్ అని తెలిసిపోయాక సీన్ తాలూకు ఎసెన్స్, ఎమోషన్ మొత్తం ఆవిరైపోయింది. ఏ విలనో హీరోని

కత్తితో పొడిస్తే అది నిజం కాదులే అని ఫిక్స్ అయి పోయేరు జనం. తుపాకీ తూటాలు దిగితే నిజంగా దిగినియ్యని కంగారుపడి కన్నీళ్లు పెట్టుకునే జనాలకి అవి నిజం బులెట్స్ కావు అని తెల్సిపోయాక ఇక దర్శకులుగానీ రచయితలుగానీ జనాన్ని కన్విన్స్ చేయడానికి నానా యాతన పడుతున్నారు కొత్తదనం ఇవ్వడం కోసం.

గుప్పెట తెరవనంతవరకే ఏదైనా. లోపల ఏదో ఉంది ఏదో ఉంది అనే ఉత్సాహం. దాన్ని చూడాలనే ఉబలాటం... తెరిస్తే ఏంలేదు. అంతా బహిరంగం. ఓస్ ఇంతేనా అని నీరుగారిపోడం తప్ప ఇంకేం ఉండదు.

అదే జరిగింది సినేమా స్టూడియో దాటి బయటికి వెళ్లిపోవడం వల్ల.

ఇక సినేమా, ఇదివరకంత సీరియస్‌గా స్టూడియోల వైపు చూళ్లేదు. తప్పనిసరి అనిపిస్తే తప్ప అటెళ్లలేదు.

కానీ హ్యాపీ ఏంటంటే- సినేమా స్టార్లంటే ప్రేమ, సినేమా అంటే వాత్సల్యం పోలేదు జనంలో.

సినేమాలు తీస్తున్న స్టూడియోల్లో ఇప్పటికీ గేట్లు పట్టుకుని వేలాడుతున్న సినేమా ప్రేమికులు కనిపిస్తారు. స్టూడియోల్లోకి రయ్యిమంటా వెళ్లిపోతున్న ప్రతి కార్లోకీ చాలా ఆశగా చూస్తారు - ఏ మహేష్‌బాబో, ఏ ఎన్టీఆరో కనిపిస్తాడేమోనని. అదీ హైదరాబాదులోనే.

ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన మద్రాసు స్టూడియోల భవిష్యత్తే తేలిపోయింది. పిక్చరు మాత్రం మొత్తం మారిపోయింది. సినేమా షూటింగులు జరగట్లేదు. జీతాలు, భత్యాలు, ఇతరత్రా ఖర్చుల్తో నిర్వహణ బరువైంది. తరువాత భారమైంది. తరవాత కష్టసాధ్యమైంది. ఆనక కష్టమైంది. మోయలేనంత బరువెక్కిపోయింది. వదిలించేసుకుంటే మంచిదనే అభిప్రాయం వచ్చేసింది.

సినేమా అంటే ఎక్కడి నుంచో వూడిపడదు. అది జీవితానికి నకలు. జీవితం ఎప్పుడూ ఎక్కడా నిలబడి పోదు. ఇవాళ ఉన్నట్టు రేపుండదు. ఆ మర్నాడు రేపటి లాగా ఉండదు. అలాగే సినేమా కూడా. మార్పుల్ని జీర్ణించుకుంటూ సినేమా ఎటైనా వెళ్తుంది. ఎంత వరకైనా వెళ్తుంది. ఎటెళ్లినా తనను నమ్ముకుని సమయాన్నీ డబ్బునీ ఖర్చు పెడుతున్న ప్రేక్షకుణ్ణి మెప్పించడానికి మళ్లీ అక్కడే ఆగుతుంది. తనపైన నమ్మకంతో టికెట్ కొంటున్న వాళ్లచేత ఆహా అని పించుకోడానికి శ్రమపడుతూనే ఉంటుంది. సినేమాకి సగటు ప్రేక్షకుడే మహారాజ పోషకుడు. తాయితీగా కుర్చీలో కూర్చుని పకోడీలో పాప్‌కార్నో తింటోన్న



ఆసియాలోకెల్లా పెద్దదైన వాహినీ స్టూడియోస్

ప్రేక్షకుల్ని మెప్పించడానికి సినేమా ఎన్ని ఆటుపోట్లయినా తట్టుకుంటుంది. తట్టుకోవాలి కూడా.

అదీ కరెక్టే అనుకో అన్నాడు మిత్రుడు. వాడు వాడిన మాటల వెనుక అర్థం నన్ను వెంటాడతానే వుంది.

సినేమా రోడ్డు మీదికి రావడం నిజమే అయినా... ఆ మాట నన్ను బాధపెడుతుంది. దాని ప్రభావం చాలామంది మీద పడింది. చాలామంది జీవితాల్ని తొక్కుకుంటూ వెళ్లిపోయిందా మార్పు.

ఆర్క్ అండ్ బ్రూట్ లైట్ల వేడి జాడలు ఆ గోడల మీంచి ఊడిపోతున్న సున్నంపెచ్చుల్లా జారిపోయినియ్యి.

యాక్షన్, కట్ అని చెప్పిన ఎందరో ప్రముఖుల గొంతులు నిశ్శబ్దంలో కలిసిపోయినియ్యి.

ఆర్టిస్టులు చెప్పిన డైలాగులు, నేర్చుకున్న స్టెప్పులు ఒకప్పటి జ్ఞాపకాలై మూలల్లో బూజుల్లా వేలాడ్తున్నాయి.


సెట్లు వెయ్యడానికి మేకులు కొట్టిన సుత్తిదెబ్బల చప్పుడుతో... రంగుల వాసనలతో రోజులు రోజులు గడిపి ఒకప్పుడు చేతినిండా పని వుండి... ఏ పనీలేక ఆకలికి సమాధానం చెప్పలేక చెల్లాచెదురైన పక్షుల్లాంటి ఎందరివో అడ్రస్సుల్లేవు.

ఏ ముక్కకాముక్క విడగొట్టేసిన సినిమా సెట్ లాగే... స్టూడియో ఫ్లోర్లు కూడా ముక్కలు ముక్కలైపోయినియ్యి.

ఒకప్పుడు పెళ్లిళ్లలాగా కళ్లకళ్లాడిన స్టూడియో ఫ్లోర్లు ఇప్పుడు చెట్టుకొకడు పుట్టకొకడు అయిపోయిన ఒకప్పటి ఉమ్మడి కుటుంబాల్లా బావురుమంటున్నాయి.

ప్రతి ఇటుకనీ వొలిచేస్తున్న గునపం పోట్లు... ఎన్ని గుండెల్లో లోతుగా కసేల్న గుచ్చుకున్నాయో ఊహించడం కష్టం. ఆ గునపం పోట్ల శబ్దాలు ఎన్ని గుండెల్లో ఇప్పటికీ ప్రతిధ్వనిస్తున్నాయో లెక్కకట్టడం అసాధ్యం.

శతాబ్దాల చరిత్రని కుప్పల్లా మార్చేసి వాటిని పెకలించుకుపోతూ ఎన్ని కంచాల్లో మట్టికొట్టాయో



వీనస్ స్టూడియోస్

ఊహించుకుంటేనే కళ్లల్లో నీళ్లు తిరుగుతాయి.

కూలబడ్డ ఆనవాళ్లని నిర్దాక్షిణ్యంగా కొత్త పునాదుల కింద కప్పెట్టేసి మాల్సూ మల్టీప్లెక్సులు విల్లాలూ అపార్ట్‌మెంట్లు... అన్నీ తలెత్తుకుని నిలబడ్డాయి.

ఇంకొన్నయితే శవాల్లా నిలబడ్డ గోడలు, ఊపిరి వదిలేయడానికి సిద్ధంగా ఉన్న పైకప్పులు, తెరవక తుప్పపట్టేసి చివరి ఘడియలతో పెనుగులాడుతున్న గడియలు చూస్తే కలిగే బాధ అంతా ఇంతా కాదు.

ఇదిగో ఇక్కడే మాయాబజార్... అదిగదిగో ఆ చివరే గుండమ్మ కథ... అక్కడే మిస్సమ్మ... ఆలోపలే పాతాళభైరవి సినిమాలు తీశారు... విజయవాహిని మన తెలుగువాళ్లవే... అని ఎంతో ముచ్చటగా చెప్పుకునే జనాలకి ఇప్పుడు అక్కడ ఏవీ మిగిలిలేవు- ఎక్కడో ఒక ప్రసాద్, ఏవియం లాంటివి తప్ప.

గతకాల వైభవాన్ని, ఆ బంగారపు కాలాన్ని తనివితీరా తల్చుకోవడం తప్ప, తిరిగి తెచ్చుకోవడం ఇంకెన్ని జన్మలకీ జరగని పని. అందాల గతమా... అద్భుతమైన ఓ కాలమా... నీకు అనేక నమస్కారాలు...

నమస్కారం కాదు... నివాళి అనాలేమో నిజానికి!!


తెలుగు సినేమా వందేళ్ల పండక్కి చేరుతున్న ఈ శుభసమయంలో ఇదేం ముక్క?!

అమంగళం ప్రతిహతమగుగాక!

శ్రీ అట్లూరి & జలపతి

# కరోనా హుష్... టాలీవుడ్ బాక్సాఫీస్‌కి జోష్

దాదాపు ఏడాదిపాటు కమ్ముకున్న అమావాస్య చీకట్లు తొలిగాయి. టాలీవుడ్ వాకిట్లో కాసుల ముగ్గులు పేర్చింది 2021 సంక్రాంతి. వ్యాక్సిన్ వచ్చిందన్న ధీమానో, కరోనా కేసులు బాగా తగ్గాయన్న కారణమో... మొత్తానికి తెలుగు రాష్ట్రల్లో మాస్కులు పెట్టుకునే వాళ్ల సంఖ్య తగ్గి చాలా కాలమే అయింది. జనం అంతా జీవన స్రవంతిలో పడ్డారు. పెళ్లిళ్లు, ఫంక్షన్లు, ఎన్నికలు... అన్ని ఎప్పటి లానే జరుగుతున్నాయి. మన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ప్రపంచంలోనే సంపూర్ణంగా కరోనాని జయించిన ప్రాంతాలు అనిపిస్తోంది. జనం ప్రవర్తన అలా ఉంది. అందుకే... సంక్రాంతి సినిమాలను చూసేందుకు జంకు లేకుండా వచ్చారు. 50 శాతం నిబంధనలోనే భారీగా డబ్బులు వచ్చాయి. సంక్రాంతి తర్వాత కూడా అదే ఊపు కనిపించింది. ఇప్పుడు 100 శాతం ఆక్యుపెన్సీకి కూడా ప్రభుత్వాలు అనుమతి ఇచ్చాయి. అంటే.. చిత్రసీమ బౌన్స్ బ్యాక్ అయింది.




అటు షూటింగులు, ఇటు కొత్త సినిమాల విడుదల తేదీలు, బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల కళకళ... మొత్తంగా 2021 మళ్లీ ఊపును తీసుకొచ్చింది.

## క్రాక్‌తో వచ్చింది కిక్

క్రాక్‌తో మొదలైంది జోష్. సంక్రాంతికి నాలుగు సినిమాలు విడుదలైతే అందులో అతిపెద్ద విజయాన్ని రవితేజ తన ఖాతాలో వేసుకున్నాడు. క్రాక్ సినిమా విడుదలకు ముందు రవితేజకి నాలుగు ఫ్లాపులు న్నాయి. అలాగే, మొదటిరోజు ఫైనాన్స్ సమస్యలను ఎదుర్కొంది. అయినా కూడా జనం ఆదరించారు. ఏడాదిపాటు సినిమాలు థియేటర్లోకి రాకపోవడం, జనం ఇంట్లో కూచొని బోర్ ఫీల్ కావడం వంటి కారణాల వల్ల రవితేజ సినిమాకి భారీ ఓపెనింగ్స్ ఇచ్చారు. విడుదలైన నాలుగు సినిమాల్లో ఇదే బెటర్ అనే టాక్ రావడం కూడా ప్లస్ పాయింట్ అయింది. అందుకే ఆ తర్వాత కలెక్షన్లు మరింతగా పెరిగాయి. 2021లో తొలి బ్లాక్ బస్టర్... క్రాక్.

ఇక డబ్బింగ్ సినిమాగా విడుదలైన మాస్టర్ కూడా భారీ ఓపెనింగ్స్‌ని రాబట్టుకొని అందర్నీ ఆశ్చర్య పరిచింది. సినిమాలో విషయం లేకపోవడం వల్ల ఆ




తర్వాత నిలబడలేకపోయింది. అయితే, పెట్టిన పెట్టుబడి రావడమే కాదు కొన్న వారందరికి లాభాలు తెచ్చిపెట్టాడు మాస్టర్.

రామ్ చాలా నమ్మకం పెట్టుకున్న రెడ్ అతన్ని సంతృప్తపరచలేదు. బిలో యావరేజ్‌గా తీశాడు దర్శకుడు. అయితే, జనం మాత్రం ఓపెనింగ్స్ బాగా ఇచ్చారు. దాంతో సినిమా చివరికి యావరేజ్‌గా నిలబడింది. ఈ సినిమాకి ఓపెనింగ్స్ పూర్తిగా రామ్‌కున్న క్రేజ్ కారణం. తమిళ్ సినిమా రీమేక్‌గా వచ్చిన రెడ్ కానీ, మూసకథనే కొంచెం పకడ్బందీగా చెప్పిన క్రాక్ కానీ, విషయం లేకుండా హీరోయిజమ్ మీద ఆధారపడ్డ మాస్టర్ కానీ... ఈ మూడు కంటెంట్‌పరంగా విమర్శకుల మెప్పు పొందలేకపోయాయి. బాక్సాఫీస్ వద్ద మాత్రం కాసుల గలగలలు వినిపించాయి. దానికి కారణం ఉంది. అదే... జనం సినిమాని థియేటర్లోనే చూడాలన్న కోరికతో రావడం. ఇది పెద్ద విజయం సినిమా పరిశ్రమకి.

జనం ఇంత ఆదరణ చూపిన టైంలోనూ దారుణమైన పరాజయం చవిచూసింది అల్లుడు అదుర్స్. తలాతోకా లేకుండా దర్శకుడు ఈ సినిమాని చుట్టి పారెయ్యడంతో జనం రిజెక్ట్ చేశారు.




***వైరల్ సాంగ్ ఉంటే చాలు!***

సంక్రాంతి తర్వాత విడుదల అయిన సినిమాలు కూడా అదే ఊపును కొనసాగించాయి. థియేటర్ల ఓనర్స్‌కి, నిర్మాతలకు, డిస్ట్రిబ్యూటర్లకు కరోనా చేదు అనుభవాలను, నష్టాలను మర్చిపోయేలా చేశాయి *30 రోజుల్లో ప్రేమించడం ఎలా, జాంబీరెడ్డి, ఉప్పెన* చిత్రాలు.

అల్లరి నరేష్ నటించిన *బంగారు బుల్లోడు* సంక్రాంతి తర్వాత విడుదలైంది. అయితే పాత చింతకాయ పచ్చడి వైపు చూపు వెయ్యలేమని అల్లుడు అదుర్స్‌తో తేల్చి చెప్పిన జనం *బంగారు బుల్లోడు*కి కూడా అదే మాట చెప్పారు. ఈ సినిమాకి పది శాతం ఓపెనింగ్ కూడా రాలేదు. లక్కీగా థియేటర్లకు మళ్లీ ఊపు తెచ్చింది ప్రదీప్ మాచిరాజు నటించిన *30 రోజుల్లో ప్రేమించడం ఎలా.* ప్రదీప్... బుల్లితెరపై ఎంతో పాపులర్. అతనికి మంచి ఫాలోయింగ్ ఉంది. దానికితోడు *నీలి నీలి ఆకాశం...* అనే పాట ఏడాది కాలంగా వైరల్ అవుతోంది. ఈ సినిమా నిజానికి లాక్‌డౌన్‌కి ముందే విడుదల కావాలి. కానీ పది నెలల అనంతరం థియేటర్లలోకి వచ్చింది. ఆ వైరల్ సాంగ్ చూద్దామని

కాబోలు జనం బాగా వచ్చారు. క్రిటిక్స్ ఈ సినిమాకి దారుణమైన రేటింగ్స్ ఇచ్చారు. అయినా... కూడా ఆ పాట చేసిన మేజిక్‌తో సినిమా గట్టెక్కింది.

### సేమ్ సీన్ చూపిన జాంబీరెడ్డి

జాంబీరెడ్డిలో హీరో తేజ సజ్జ. ఈ కుర్రాడు చాలా మందికి తెలీదు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా చాలా సినిమాలు చేసినా... హీరోగా ఇదే ఫస్ట్ మూవీ. దర్శకుడు ప్రశాంత్ వర్మకి ఇంతకుముందు (కల్కి) ఫ్లాప్ ఉంది. అయినా కూడా జనం థియేటర్‌కి వచ్చారు. ఓపెనింగ్ భారీగా రాబట్టుకొంది. ఆ తరువాత నిలబడలేదు కానీ ఈ సినిమా ట్రైలర్, థియేటర్లకు సినిమా చూసేందుకు ఎగబడుతున్న జనం వైఖరి కలిసొచ్చాయి.

### చిన్న సినిమా... సూపర్ ఓపెనింగ్

ఉప్పెన... నిజానికి ఇది చిన్న సినిమా. బడ్జెట్ పరంగా దాదాపు 15 కోట్ల సినిమా. కానీ హీరో, హీరోయిన్లు ఇద్దరూ కొత్తే. దర్శకుడు కూడా న్యూ. అయినా కూడా ఈ సినిమాకి మిడిల్ రేంజు హీరో సినిమాకి వచ్చే ఓపెనింగ్ వచ్చింది. మెగాస్టార్ మేనల్లుడు హీరో కావడం ఒక కారణం. రెండోది... ఈ సినిమా పాటలన్ని వైరల్ కావడం. ఇక టీజర్, ట్రైలర్స్ అదిరిపోయాయి. హీరోయిన్ కృతి శెట్టి కుర్రాళ్లని ఆకట్టుకొంది.

నెలన్నర రోజుల్లోనే దాదాపు 40 సినిమాలు థియేటర్లలోకి వచ్చాయి. దీన్ని బట్టి చెప్పొచ్చు తెలుగు సినిమా రైట్ ట్రాక్‌లోకి వచ్చిందని.

ఈ ఊపు చూసే వచ్చే సంక్రాంతి వరకు మన నిర్మాతలు రిలీజ్ డేట్స్ అనౌన్స్ చేశారు. ఒకప్పుడు నెక్స్ట్ వీక్ ఏ సినిమా వస్తుందో తెలిసేదికాదు. ఇప్పుడు వ్యాపార విస్తృతి పెరిగింది. బిజినెస్ చేసే స్థయితే మారింది. అందుకే వచ్చే సంక్రాంతికి సర్కారు వారి పాట విడుదల అవుతుందని అప్పుడే ప్రకటించారు. ఆ లెవల్లో జోష్ వచ్చింది.






HANUMA VEGA
INTERNATIONAL COURIER AND LOGISTICS

## AROUND THE WORLD

# SHIPPING

**3-5 Days Door to Door Delivery**

Medicines | Food Items | Clothes | Gift Items | And Many More

CALL US NOW AT

**+1 (470) 384-9581**

HANUMA VEGA
INTERNATIONAL COURIER AND LOGISTICS



❖ చంద్రహాస్

# కొసరి పాటల కొసరాజు

కొసరాజు పేరు వినగానే రైతుజీవితదర్పణాలవంటి గేయాలు, తాత్వికగీతాలు, అజరామర హాస్యగీతాలు, ఇంకా వందలాది పల్లెటూరిపాటలు, జానపదగీతాలు, ప్రబోధగీతాలు సినీ సంగీత ప్రియులకు జ్ఞాపకానికి వస్తాయి.

కొసరాజు రాఘవయ్య గారిని తొలుత సినీరంగానికి తన 'రైతుబిడ్డ ' సినిమా ద్వారా పరిచయం చేసినవారు గూడవల్లి రామబ్రహ్మంగారు. మలిప్రవేశం, చాలా కాలానికి 'పెద్దమనుషులు ' సినిమాతో గానీ జరగలేదు. 'పెద్ద మనుషులు', ఆ తర్వాత 'రాజూ పేద' పాటల విజయం, 'రోజులు మారాయి' సినిమాకు దారి తీసాయి. 'రోజులు మారాయి' అఖండ విజయంతో కొసరాజు సినీరంగంలో స్థిరపడ్డారు.

మరో మూడు దశాబ్దాలపాటు, అంటే జీవించి వున్నంతకాలం ఆయన పాటలు వ్రాసినా ప్రథమార్థంలో ప్రధానంగా 1970 ప్రాంతాలవరకూ వచ్చిన కొసరాజు పాటలకు ఉన్న విస్తృతి, వైవిధ్యం, నైగనిగ్యం ఆయనను 'జానపద కవిసార్వభౌమ' బిరుదానికి అర్హుణ్ణీ చేశాయి. ఆ పాటలలో మరికొన్నింటిని ఈ వ్యాసంలో చూద్దాం.

# బి.ఎ. సుబ్బారావు సినిమాలు

బి.ఎ. సుబ్బారావు (బుగత వెంకట సుబ్బారావు) ఎన్.టి. రామారావుకు మొట్టమొదట హీరోగా అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతగా చరిత్రలో నిలిచిపోయారు. అలా నడిచి వస్తున్న పాతికేళ్ల నందమూరి అందగాడిని చూసీ చూడగానే ఈయనే నా హీరో అనేసుకున్నారట. రామారావును తొలుత మద్రాస్ పిలిపించినవారు ఎల్.వి. ప్రసాద్. ఇలా సరాసరి కొత్త కుర్రాడికి హీరో పాత్ర ఇవ్వడం గురించి ఎల్వీ ప్రసాద్ కొంచెం జాగ్రత్తలు చెప్పినా సుబ్బారావు తన నమ్మకాన్ని, నిర్ణయాన్ని మార్చుకోలేదు.

అసలు మొదటిసారి బి.ఎ. సుబ్బారావుగారే రామారావుకు తిలకం దిద్ది షూటింగ్ ప్రారంభించారట. ఆ సినిమా పల్లెటూరి పిల్ల (1950). (కాకపోతే ఎల్.వి. ప్రసాద్ గారి మన దేశం ముందుగా విడుదలై రామారావు మొదటి చిత్రంగా రికార్డుల కెక్కింది.)



ఈ విషయాన్ని ఎన్టీఆర్ చివరివరకు గుర్తు పెట్టుకున్నారు. తాతమ్మ కల, రామ్ రహీం చిత్రాలతో బాలనటుడిగా నందమూరి బాలకృష్ణ తెర ప్రవేశం చేసినప్పుడు మా అబ్బాయి మొదటి చిత్రానికి మీరే దర్శకత్వం వహించాలి, ఇది నా సెంటిమెంట్ అని రామ్ రహీం (1974) చిత్రానికి బి.ఎ. సుబ్బారావుకే దర్శకత్వ బాధ్యతలు అప్పచెప్పారు. ఇటీవల బాలకృష్ణ తీసిన ఎన్టీఆర్ కథానాయకుడు (2019) సినిమాలో బి.ఎ. సుబ్బారావు పాత్ర నటుడు నరేష్ ధరించారు అని చెప్తే నేటి తరానికి గుర్తు రావచ్చు.

రాజు పేద (1954)లో రామారావు అందాన్ని ఒక పూర్తి డీగ్లామరైజ్డ్ దొంగ పాత్ర మాటున దాచేయటం, భక్తుడి పాత్రలకు పేరుపడిన అక్కినేనితో చెంచు లక్ష్మి (1958) సినిమాలో శ్రీ మహావిష్ణువు పాత్ర ధరింప

చేయడం, అలాగే రామారావు చేత కురువృద్ధుడైన భీష్ముడి పాత్ర (1962) వేయించటంలో కూడా సుబ్బారావు స్వతంత్రమైన ఆలోచన కనబడుతుంది. (ఈ సినిమా గురించి చక్రపాణిగారి జోక్ సినీజీవులకు తెలిసే ఉంటుంది. భీష్మ సినిమాకు రామారావు మేకప్ గొప్పగా వచ్చింది, అసలు రామారావని తెలియటం లేదు అని బి.ఏ.సుబ్బారావు చెప్తే, రామారావని తెలీని కాడికి ఆ పాత్ర నువ్వే వెయ్యొచ్చుగా అన్నారట చక్రపాణి.)

బిఏఎస్ ప్రొడక్షన్స్ పతాకంపై ఆయన నిర్మించి దర్శకత్వం వహించిన సినిమాలకు 'స్వర' రాజేశ్వర రావుతో కలకాలం నిలిచిపోయే సంగీతం చేయించు కున్నారు సుబ్బారావు.

సముద్రాల పింగళి వంటివారు వ్రాయాల్సిన పౌరాణికాలలో ఆరుద్రకు అద్భుతమైన అవకాశాలు కల్పించి ఆయనలోని ఇతర పార్శ్వాలు బయటకు తీసుకు వచ్చిన ఘనత కూడా సుబ్బారావుగారిదే అని చెప్పాలి.


కేవలం దర్శకుడిగా చూసినా బి.ఎ. సుబ్బారావు అగ్రగణ్యుడు అన్నది ఆయన తీసిన పౌరాణికాలు, జానపదాలు చెప్పకనే చెబుతాయి. చెంచులక్ష్మి, భీష్మ సినిమాలు కమలాకర కామేశ్వరరావు తీసిన పౌరాణికాలకు ఏమాత్రం తీసిపోవు. పల్లెటూరి పిల్లలో ఎస్వీ రంగారావుగారి పాత్ర ఎక్కువమందికి గుర్తుండక పోవచ్చుగానీ ఆ పాత్ర రూపొందించిన విధానం అద్భుతమే. చెంచులక్ష్మిలో లక్ష్మీనారాయణుల తొలి రేయి గీతం ఆనందమాయే అలినీలవేణి... వింటే అందులో అంజలీదేవి ముగ్ధత్వాన్ని చూస్తే మళ్లీ మర్చిపోలేము. భీష్మ చిత్రంలో పరశురాముడితో భీష్ముడి యుద్ధం నాకు చిన్నప్పుడు బాగా గుర్తున్న సన్నివేశం.

మోహినీ భస్మాసుర (1966) తర్వాత ఆయన సినిమాలు నిర్మించకపోయినా దర్శకుడిగా 70వ దశకం చివరివరకూ పని చేశారు. ఈ క్రమంలో మంచి సాంఘికాలూ తీశారు. మహమ్మద్ రఫీ మొదటిసారి తెలుగులో పాడిన భలే తమ్ముడు (1969) బి.ఎ. సుబ్బారావు దర్శకత్వం వహించినదే. మూడు దశాబ్దాల పాటు రాణించి డిమాండ్‌లో ఉన్న దర్శకుడిగా కూడా సుబ్బారావుగారిని మనం చెప్పుకోవచ్చు.

కొసరాజు సినీరంగంలో స్థిరపడే క్రమంలో పెద్దమనుషులు తర్వాత పనిచేసిన సినిమా బిఎఎస్ వారి రాజు పేద. ఈ సినిమాకు ఆయన వ్రాసిన గొప్ప పాటలు జేబులో బొమ్మ..., కళ్లు తెరచి కనరా... ఆ విశేషాలు మొదట్లోనే చూశాం. అది మొదలుగా సుబ్బారావుగారి సినిమాలలో కొసరాజు పాటలు, ఎన్నో మంచివి చివరి వరకు వచ్చాయి. వీటిలో మరికొన్ని చూద్దాం.

చెంచులక్ష్మి సినిమా కోసం కొసరాజు వ్రాసిన రెండు పాటలూ అద్భుతమైనవి.

చెంచులక్ష్మి ఉదయించినప్పుడు చెంచులు చేసుకునే సంబరం పాట అంబారి లంబారి హోరీ కాళ్లకు గజ్జలు కట్టి కంటికి కాటుక పెట్టి.




రాజేశ్వరరావు స్వరవిన్యాసం, పిఠాపురం, ఏపీ కోమల బృందం గానం, సుబ్బారావు చిత్రీకరణ కలిసి ఉత్తేజభరితంగా ఉండే ఈ పాటకు కొసరాజు వాడిన పదాలు అపురూపమైనవి.

సందులు దూరుచు పక్క,
గొందులు జేరుచు ముద్దు,
పలుకులు జిలుకుచు, మనసులు కలుపుచు,



అంబారి లంబారిహో

కాళ్లకు గజ్జెలు గట్టి - కంటికి కాటుక బెట్టి
అందము జిందగ ఆహో చిందులు ద్రొక్కుచు బలె-
బుడి బుడి నడకల - అడుగులు తడబడ
కిల కిల నవ్వుచు - కులుకుచు రావమ్మ ॥అంబారి॥

నీ కుచ్చు తురాయి పెట్టి! సంపంగిపూలు సిగపైజుట్టి
ఓ వన్నెకాడ - ఓ చిన్నవాడ
ఒయ్యారంగా - మురిపించురోయ్
బుడి బుడి నడకల - అడుగులు తడబడ
కిల కిల నవ్వుచు - కులుకుచు వచ్చారోయ్ ॥అం॥

సందులు దూరుచు పక్క! గొందులు జేరుచు ముద్దు
పలుకులు జిలుకుచు మనసులు కలుపుచు
పందెము వేయుచు బాగ! విందులు మెక్కుచు ఓ...
సందడి జేయుచు - బలె! ముందుకు దూకుచు - ఓ

సంతోషంగా - సావాసముగా
మన తోటలలో - పూబాటలో
బుజ బుజ రేకుల - బుజ్జారేకుల
దాగుడుమూతలు - ఆడుచు పాడుదమ ॥అంబారి॥

పందెం వేయుచు బాగ,

విందులు మెక్కుచు సందడి చేయుచు భలే...

మొదలైన పంక్తులలో కేవలం సాహిత్యంలో ఆయన సాధించిన వేగం చూడండి.

చిన్నారి చెంచులక్ష్మి తన చెలులతో పాడుకునే ఆట పాటల పాట చేయి చేయి కలుపుదాం. (ఈ పాట లోనే ఆమె పెద్దదయి అంజలీదేవి అవుతుందన్నమాట)

గానం (ఏపీ కోమల, జిక్కి బృందం), చిత్రీకరణ, సంగీతం, అన్ని బహుచక్కగా ఉండే మరో పాట ఇది. ఇందులో చిన్ని చెంచులక్ష్మిగా వేసిన పాప చేసిన డాన్స్ మూమెంట్స్‌గాని లిప్ సింక్‌గానీ ఇప్పటి హీరోయిన్స్ చూసి నేర్చుకోవాలి. అంత ముద్దుగా ఉంటాయి.

చుట్టూ చుట్టూ అనకుండా చుట్టి చుట్టి తిరుగుదాం అనడం, అల్లిబిల్లి లాడదాం, అంగలేసి దూకుదాం, గున్నమామిడి చెట్టు మీద గుంపుగూడదాం- ఇలా పాటంతా సాహిత్యం మనోహరంగా ఉంటుంది. 'వాలు పందాలు' అన్నమాట చూడండి. అలాగే చిన్ని చెంచు లక్ష్మి పాడినదానికి పెద్ద చెంచులక్ష్మి పాడినదానికి కూడా తేడా చూపించారు కొసరాజు. చిన్నప్పుడు చిట్టి పొట్టి పిల్లలు అంటే పెద్దయ్యాక వయ్యారి జాణలు, వగలాడి చానలు అని పిలుస్తుంది. వాళ్లు ఆడే ఆటలు కూడా మారిపోతాయి.

చెయ్యి చెయ్యి కలుపుదాం - చిందులేసి కులుకుదాం
చిట్టిపొట్టి పిల్లలార - చుట్టీచుట్టీ తిరుగుదాం ॥చెయ్యి॥

ఓ... అల్లిబిల్లిలాడదాం - అంగలేసి దూకుదాం
గున్నమావి చెట్టునీడ - గుంపు గూడదాం
గుంపు గూడదాం ॥చెయ్యి॥

దాగుడుమూతాలంట సాగిరండమ్మా
పిల్లి వచ్చె ఎలుక హూత్ - చూడండమ్మా!
పైన పోయె చిలుకలూ - పావురాయి జంటలూ
మీకు మాకు దీటైనా - వాలు పందాలూ
మనకు వాలు పందాలూ ॥చెయ్యి॥

చిక్కు చిక్కు చెమ్మచెక్క చేరరండమ్మా
చేరదేసి మొగ్గలంట - ఏరండమ్మా
వయ్యారి జాణలు - వగలాడి చానలు
ఓడిపోతె మీకంత - ఆరు గుంజీళ్లూ ॥చెయ్యి॥



నారదుడు, ప్రహ్లాదుడు, నరహరి మొదలైన పాత్రలకున్న పాటల మధ్య ఈ పాటలు గబుక్కున కనపడవు. తరచి చూస్తే మాత్రం అద్భుతాలే.

2

చెంచులక్ష్మి తర్వాత బిఏఎస్ వారు తీసిన సినిమా రాణీ రత్నప్రభ (1960). ఈ సినిమాలో పాటలు ఆరుద్ర (6), కొసరాజు (5) వ్రాశారు. రాజేశ్వరరావు స్వరపరిచిన పాటలు అన్నీ ఎంతో బాగుండేవే.




ఇక్కడ ఒక సంగతి చెప్పుకోవాలి. బి.ఏ. సుబ్బారావుగారిది కాకినాడ. అక్కడ యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ ఆధ్వర్యంలో వేసిన నాటకాల్లో ఎస్వీ రంగారావు, రేలంగి, ఆదినారాయణరావు, అంజలీదేవి, బి.ఏ. సుబ్బారావు వీరందరికీ పరిచయాలు ఉండేవి. మిగతా వారందరూ బి.ఏ. సుబ్బారావు నిర్మించిన సినిమాల్లో ప్రముఖమైన పాత్రలు ధరించడం మనం చూడొచ్చు. ఉదాహరణకు ఎస్వీ రంగారావుకు మొదటి సినిమా వరూధిని పరాజయం తర్వాత మళ్లీ అవకాశం పల్లెటూరి పిల్లలోనే దక్కింది. తర్వాత చెంచులక్ష్మి, మోహినీ భస్మాసుర సినిమాల్లో రంగారావు ప్రధాన పాత్రలు ధరించారు. ఆదినారాయణరావు పల్లెటూరిపిల్లకు సంగీత దర్శకత్వం వహించారు. (ఈ సినిమాకు రామారావును ఎంపిక చేసినప్పుడు ఆమోదించిన వారిలో అంజలి,



కనులలో కులుకులే కలిసి హాయిగ పిలిచెనే
తలపులో వలపులే మురిసి తీయగ నవ్వెనే ॥కను॥

సొగసు చిలికే వయసులోనే అనుభవించాలీ
మంచి సమయము మించినా
తపించినా లభించునా
యీ మౌనమేల జజాబిలీ ॥కను॥

మనసు విరిచే వింతకలలే మరచిపోవాలీ
నిజము తెలియకపోవునా
నమ్మించినా, కవ్వించినా,
చిన్నారి రూపే మారినా ॥కను॥

ఆదినారాయణరావు దంపతులు కూడా ఉన్నారట.) అలాగే రేలంగికి, అంజలీదేవికి రాణీ రత్నప్రభ వరకు బి.ఏ.ఎస్ సినిమాల్లో హీరోలతో సమానంగా, కొన్ని సందర్భాల్లో ఇంకా ఎక్కువగా పాత్ర, పాటలు ఉండేవి.

రాణీ రత్నప్రభ సినిమాలో టైటిల్ రోల్ వేసిన అంజలి మొదటి నుంచి చివరి వరకు అనేక మారు వేషాలు, నాట్యాలు, గీతాలలో కనిపిస్తారు. అపార్థానికి గురై భర్తకు దూరమైన రత్నప్రభకు మళ్లీ భర్త దరి చేరడానికి ఇవన్నీ ఉపయోగపడతాయి.

నీల అనే ఒక నల్లపిల్ల వేషంలో భర్తను మళ్లీ పెళ్లాడి, ఆ సందర్భంలో వెన్నెలలో ఆమె పాడే పాట కనులలో కులుకులే కలిసి హాయిగా పిలిచెనే...

ఈ పాట సంగీతం, సాహిత్యం, గానం (సుశీల) మనోహరంగా ఉంటాయి. ఇది కొసరాజు పాట అని చెప్పకపోతే ఖచ్చితంగా ఎవరో వేరే కవి వ్రాసిన పాట అనుకుంటాం. ఇటువంటి పాట ఆయనతో వ్రాయించుకున్న సుబ్బారావుగారి అభిరుచిని మెచ్చుకోవాలి.

పాట వరస చూస్తే రాజేశ్వరరావు ముందు ట్యూన్

ఏమి చెప్పుదును ఒరే ఒరే నా
కెదురే లేదిక హరే హరే
ఇంటిపోరు వదిలించుకొంటిరా
బ్రతికిపోయి నే బైటపడితిరా ॥ఏమి॥

నూకాలమ్మతో కాపురమండీ
పీకులాట పడ్డానయ్యో
ఆకూ అలమూ తిన్నా మేలని
అడవుల పాలైనానయ్యో ॥ఏమి॥

అధికారంలో ఉంటేగాని
అందరు సలాము కొట్టరురా
అదృష్టయోగం పడితేగాని
అందరు కాకా పట్టరురా ॥ఏమి॥

రోజులు మంచివి అయినపుడు మహ
రాజుల యింట్లో పుడతామోయ్
మోజులు తీరే ఘడియలు వస్తే
గద్దెమీద కాలు పెడతామోయ్ ॥ఏమి॥

ఇచ్చివుంటారు అని తేలిగ్గానే ఊహించవచ్చు. కొసరాజు సాహిత్యంలో సామాన్యంగా కనబడే పద స్వేచ్ఛ, భావ స్వతంత్రత కనబడవు. అది ఆయన కలంలోని వేరే కోణాలు బయటకు తీసుకొచ్చింది.

ఇక్కడ కథానాయకుడు భార్య మీద ద్వేషం పెంచుకున్నవాడు. అనివార్య పరిస్థితుల్లో నీలను పెళ్లి చేసుకుంటాడు. కానీ ఆమే రత్నప్రభ అని తెలియదు. రత్నప్రభను మర్చిపోలేక నీలను ఏలుకోటానికి సంశయిస్తూ ఉంటాడు. మొదటి చరణంలో భర్తను కవ్విస్తూ మౌనం ఎందుకు అని అడగటం, అతని మనసులో రత్నప్రభ పట్ల ఉన్న అనుమానాన్ని, ద్వేషాన్ని 'మనసు విరిచే వింత కలలు' అని అభివర్ణించడం, 'రూపే మారినా నిజము తెలియకపోవునా' అని ఆశాభావం- ఇవన్నీ అందంగానేగాక, సన్నివేశానికి ఎంతో తగ్గినట్లు ఉంటాయి.

రేలంగి పాత్ర 'బాజా భద్రయ్య' మీద చిత్రీకరించిన మూడు కొసరాజు మార్కు పాటలు కూడా భలే బాగుంటాయి.



విన్నావా నూకాలమ్మా
వింతలెన్నో జరిగేనమ్మా
బాజా భద్రయ్యగాడూ
రాజా భద్రయ్య నేడూ ॥విన్నా॥

వద్దయ్యో భద్రయ్యా
హద్దుమీరిపోకయ్యా
వీపుమోత మోగేనయ్యా
వద్దయ్యో భద్రయ్యా ॥విన్నా॥

ప్రభువుల ముందల కూసున్నానే
పల్లకిలోనా వస్తున్నానే
నాకంటే మొనగాడే లేడని
నలుగురిలోనా పేరెల్లానే ॥విన్నా॥

రాజుల మాటా నీటిలో మూటా
పూటపూటకూ మారును ఝూటా
ముద్దొస్తే పైకెక్కేస్తారు
కోపం వస్తే తోసేస్తారు

మునుపటి మగడని అనుకున్నావా
మూతి తిప్పుకొని మాట్లాడేవా

మూతి తిప్పినా మొకం తిప్పినా
ముద్దుల మగడవు నీవే కావా ॥వద్దయ్యో॥

విన్నావా నూకాలమ్మా
వింతలెన్నో జరిగేనమ్మా
బాజా భద్రయ్యగాడూ
రాజా భద్రయ్య నేడూ

వద్దయ్యో భద్రయ్యా
విన్నావా నూకాలమ్మా

ఏమి చెప్పుదును ఒరే ఒరే... (ఘంటసాల గానం) చిన్నప్పుడు రేడియోలో తరచుగా వినిపించేది.

ఇది భద్రయ్య, పెళ్లాం నూకాలమ్మ దగ్గర్నుంచి తప్పించుకునిపోతూ పాడుకునే పాట. ఈ పాటలో అనుకున్నట్టుగా అతనికి రాజాశ్రయం దొరుకుతుంది.

దొరికినాక భార్య ముందు తన గొప్ప చెప్పుకుంటూ పాడే 'విన్నావా నూకాలమ్మ', ఘంటసాల, స్వర్ణలత అమోఘంగా పాడిన పాట. ముఖ్యంగా బాజా

నీటైన పడుచున్నదోయ్ నా రాజా
నీకే నా లబ్జున్నదోయ్
నీతోటి మాటంది - నిన్నే రమ్మంది
నీపైన కన్నేసింది ఆహాహా
నీవే కావాలన్నది - ఓహోహో ॥నీటైన॥

వాలైన వన్నెలాడి - ముచ్చటైన ముద్దులాడి
చందమామ అందంతో - సై అన్న వగలాడి
ఏడేడు లోకాల యీడులేని దొరసాని
నీ నీడనున్నది - నీ జాడ గన్నది ॥నీటైన॥

మగవారి మాయలోన చిక్కనన్నదోయ్ అది
మాటంటె ఎన్నటికి పడనన్నదోయ్
ఒకటంటే పది బాగ వడ్డిస్తానన్నదోయ్
చెవి పట్టుకొని సాగదీస్తా లెమ్మన్నదోయ్ ॥నీటైన॥

ఓర్చుకొన్న వారికే ఓరుగల్లన్నదీ
ఆత్ర పడ్డవారికే అందరు పొమ్మన్నదీ
రంగైన చిన్నదీ రాలుగాయనన్నదీ
వరసైతే చచ్చినా వదలిపెట్టనన్నదీ ॥నీటైన॥



భద్రయ్య, రాజా భద్రయ్య అన్న మాటలు ఘంటసాల ఎంత బాగా అన్నారో.

ఇక్కడ ఝూటా అన్నమాట వాడటం కొంత ఆలోచింపజేసే విషయం. ఈ సినిమాకాలం నాటికే హిందీ పదాలు తెలుగులోకి వచ్చిచేరి ఉంటాయను కోవడంలో ఆశ్చర్యంలేదని సరిపెట్టుకోవాలి.

మూడవ పాట నీటైన పడుచున్నదోయ్... మగ ఆడ (ఘంటసాల, స్వర్ణలత) కంఠాలతో మార్చి మార్చి రేలంగే- రాత్రి పూట గస్తీ ఉన్న సిపాయిలకు వినోదం కలిగించడం కోసం పాడుతున్నట్టుగా తీశారు.

లబ్జు (అందం) అన్న మాటల్లోనే ఒక హాయి ఉంది. ఒకప్పుడు ఎక్కువ వినపడిన ఈ మాట ఈ రోజుల్లో ఎక్కడా కనపడదు. ఈ పాట సగం నుంచి నూకాలమ్మనే తలుచుకుని భద్రయ్య పాడినట్టు ఉంటుంది చూడండి. సినిమా అంతా భార్యకు ఒకపక్క భయపడుతూనే, మరోపక్క నూకాలమ్మ నూకాలమ్మ అని తలుచుకుంటూనే ఉంటాడు.

పైగా చివరి నాలుగు పంక్తులు పాటకు చక్కని ముగింపునిస్తాయి. ఓర్చుకున్న వారికే ఓరుగల్లు అన్న సామెత గమనార్హం.

పైన చెప్పుకున్నాం బి.ఏ.ఎస్ సినిమాల్లో రేలంగి ప్రాధాన్యత గురించి. ఇక్కడ రేలంగి పాటలు మూడూ ఘంటసాల గానం చేయగా, రామారావుకు ఉన్న మూడు పాటలలో రెండు పి.బి. శ్రీనివాస్ గానంచేశారు.

కొసరాజుకు రైతులన్నా, పల్లెలన్నా ఉన్న ఇష్టం రంగరించి వ్రాసిన పల్లెటూరి వాళ్లము పాప పుణ్యాలెరుగము... అన్న మరో మంచి పాట కూడా రాణి రత్నప్రభలో ఉంది.

తెలుగువారి భోజనపదార్థాల ప్రసక్తి సినిమాలలో (ఆ మాటకొస్తే సాహిత్యంలో) వచ్చినప్పుడు, అత్యంత సామాన్యమైనదీ, కీలకమైనదీ అయిన చారుకి రావాల్సిన ప్రాతినిధ్యం రాలేదు.

ఎప్పుడో శుద్ధ శ్రోత్రియుడు సముద్రాలవారు రొయ్యిపొట్టుచారు గురించి వ్రాయడం, అలాగే ఈమధ్య ఉలవచారు గురించీ అక్కడక్కడా కనబడ్డా,

పల్లెటూరి వాళ్లమూ పాపపుణ్యా లెరుగమూ
పచ్చపచ్చని పైరేవేసి పంటలు పండింతుమూ
ఓఓఓ రాజా- ఓ రాజా - మా రాజా
యేళకింత తింటామూ యితరులకు పెడతాము
పప్పుచారు బలె బాగుంది
వినదలచిన దొరలుంటె మనసువిప్పి చెబుతాము ॥పల్లె॥

భూదేవికి మొక్కుతాము పొలములోకి దిగుతాము
నడుము వంచి పదును చేసి నాగళ్లతో దున్నుతాము
నారుపోసి, నాటువేసి కోతకోసి కుప్ప నూర్చి
పంట యింటికి తెస్తాము
పదిమందికి పంచుతాము ॥పల్లె॥

గోమాతే మా తల్లి గోసంతతి మా ధనము
గోవునె మా దైవముగా కోరి కొల్చుకొందుము
గుమ్మపాలు పితుకుతాము కమ్మని వెన్న చిలుకుతాము
కుండలలో నింపుతూ
మీ గొంతు తడుపుతుంటాము ॥పల్లె॥

అసలు సింపుల్‌గా చేసే చింతపండు చారు, రామ్ములగ వేసిన టొమాటోచారు, చిన్న ఉల్లిపాయలు పాయ పళాన వేసిన పప్పుచారు కావ్య వస్తువులుగా కానరావు అని ఇదయ్యే వారికి ఈ 'పల్లెటూరి వాళ్లము' పాటలో కొసరాజు 'పప్పుచారు భలేబాగుంది' అంటూ కొంత సాంత్వన కలిగించారు.

(ఇలా అన్నీ వాడదామని ముందు అనుకోక పోయినా రాణీ రత్నప్రభకు కొసరాజు వ్రాసిన పాటలన్నీ వాటికవే ఈ వ్యాసంలోకి వచ్చి అలా కూర్చోడం ఓ విశేషం.)

## 3

జూపిటర్ పిక్చర్స్ పతాకం మీద ఎస్కే హబీబుల్లా నిర్మించిన జానపద చిత్రం మర్మయోగి (1964). దీనికి బి.ఎ. సుబ్బారావు దర్శకత్వం మాత్రం వహించారు. ఒకే పాట కొసరాజు వ్రాయగా మిగతా అన్ని పాటలు ఆరుద్ర వ్రాశారు. ఘంటసాల సంగీతం చేసిన చిత్రం.






ఈ లోకంలో ఉన్నవిలే రెండు రకాల గాడిదలూ
బుద్ధి ఉన్న గాడిదలూ బుద్ధిలేని గాడిదలూ
నాల్గు కాళ్ల గాడిదలూ రెండు కాళ్ల గాడిదలూ - హో
నాజూకైన గాడిదా నా వరాల గాడిదా
నమ్మినోళ్ల మోసపుచ్చదు నాల్గు కాల్ల గాడిదా
పరస్త్రీలు తల్లులనుచు భలే నీతు లొలకబోసి
ఒంటరిగా దొంగచూపు చూచేదే గాడిదా?

అదే తుంటరిగాడిదా రెండు కాళ్ల గాడిదా
అంతకన్న మంచిది మన అసలుసిసలు గాడిదా ॥నాజూ॥

ధర్మమనీ న్యాయమనీ డబ్బా వాయించుకొనీ
చాటుగ లంచాలకు, చే చాచును - ఏ గాడిదా?
అదే కొంటె గాడిదా రెండు కాళ్ల గాడిదా
అంతకన్న మంచిది, మన అచ్చమైన గాడిదా ॥నాజూ॥

ఉన్న ఆస్తి చాలదనీ భాగస్తుల కొంపలార్పి
రాళ్లమీద తన గొప్పను రాయించే గాడిద!
అదే అడ్డగాడిదా రెండు కాళ్ల గాడిదా
అంతకన్న గొప్పది, మన అసలుసిసలు గాడిదా ॥నాజూ॥

ఈ సినిమాకు కొసరాజు వ్రాసిన గాడిద పాట ఊహించినట్టుగానే సరదాగా ఉంటుంది. దుష్టురాలైన రాణి పంపించిన సైన్యాన్ని బంధించి వారిని గాడిదల మీద ఎక్కించి ఊరేగింపుగా తీసుకువచ్చే సన్నివేశం.

మనిషి కంటే గాడిద నయం అని ఘాటుగా జనం పోకడలను విమర్శిస్తూనే వినోదం పంచే పాట ఇది.

తుంటరి గాడిద, కొంటె గాడిద, అడ్డగాడిద, బుద్ధి లేని గాడిద అని, రెండు కాళ్ల మనిషిగాడిదలను బుద్ధి ఉన్న గాడిద, నాజూకైన గాడిద, వరాల

గాడిద, అసలు సీసలు గాడిద, అచ్చమైన గాడిద అని నాలుగు కాళ్ల గాడిదను వర్ణించిన విధానం చూడండి. ఘంటసాల, జమునారాణితో కలిసి హుషారుగా పాడిన పాట చదలవాడ, బాలకృష్ణ తదితరులపై చిత్రించారు.




**4**

బి.ఏ.ఎస్ పతాకంపై బి.ఏ. సుబ్బారావు నిర్మించిన మోహినీ భస్మాసుర (1966) సినిమాకు కొసరాజు రెండు మంచి పాటలు వ్రాశారు.

భస్మాసురుడు ఎవరి తల మీద చేయి పెడితే వారు భస్మమైపోతారని శివుడు వరం ఇవ్వటం, వర గర్వంతో అతను శివుని తలపైన చేయి పెట్టబోవడం, శివుడు పారిపోయి విష్ణువు శరణు కోరటం, విష్ణువు మోహినిగా భస్మాసురుడిని కవ్వించి నాట్యంలో ముంచి తన నెత్తిపై తానే చేయి పెట్టుకునేలా చేయటం, భస్మాసురుడు భస్మం అయిపోవడం ఈ కథ మనకు తెలిసినదే.

దీన్ని ఒక రెండున్నర గంటల సినిమాగా తియ్యాలంటే అందుకు ఎన్నో చిలవలు పలవలు జోడించాలి.

ఈ సినిమాలో భస్మాసురుడికి ఒక విష్ణుభక్తుడికి కల్పించిన సన్నివేశం అటువంటిదే. వరబలంతో తిరిగి వస్తూ ఎవరిమీదైనా దాన్ని పరీక్ష చేద్దామని వెదుకుతున్న భస్మాసురుడికి (రంగారావు) సరిగ్గా సమయానికి తత్వాలు పాడుకుంటూ ఒక భక్తుడు (తమిళ హాస్య నటుడు నగేష్) కానవస్తాడు.

ఆ సన్నివేశానికి కొసరాజు వ్రాసిన పాట- నారాయణ యనరాదా...

ఒక వైష్ణవతత్వంలాగా వేదాంతధోరణిలో సాహిత్యపరంగా సంగీతపరంగా చాలా బాగుండే పాట ఇది. గానం మాధవపెద్ది. నీవన్నవాడెదుట బడతాడురా నీబోటివాళ్ల పనిబడతాడురా మీటరా మీటరా సొరకాయ మీటరా సూటిగా ధాటిగా మీటరా జీవా... అంటూ ఈ విష్ణుభక్తుడు వేళాకోళంగా చెప్పే వేదాంతానికి ఆగ్రహించి అతని తలపైన చెయ్యి పెట్టి బూడిద చేస్తాడు భస్మాసురుడు. భస్మం చేశాక కూడా లోపలి జీవుడు తత్వం కొనసాగించడం కొసమెరుపు.

అలాగే శైవ, వైష్ణవ వైరుధ్యాలు, చివర్లో శివకేశవ అభేదం చాటటం కూడా ఇందులో ఇమిడ్చారు.

ఈ క్రమంలో శివభక్తులకు విష్ణుభక్తులకు మధ్య సంవాదగీతం విష్ణువే దేవుడురా శ్రీమహావిష్ణువే దేవుడురా... కూడా కొసరాజు వ్రాశారు.

ఈ సన్నివేశానికి కూడా కొసరాజు సాహిత్యం

నారాయణ యనరాదా
ఒక్కసారైన పలకంగ నోరేమిలేదా
రోషాలతోపాటు ద్వేషాల పెంచుకొని
వేషాలతో దిరుగ మోక్షంబు గలదా ॥నారా॥

నీవెవడవో నిన్ను తెలుసుకోవలెరా
దేవుడెవడో వాని తలచుకోవలెరా
ఎక్కడెక్కడయని వెదకు తావెందుకు
అన్నిచోటుల యందు వున్నాడు గదరా ॥నారా॥

మీటరా మీటరా సొరకాయ మీటరా
సూటిగా ధాటిగా మీటరా జీవా!

నీవన్న వాడెదుట బడతాడురా
నీబోటి వాళ్లపని బడతాడురా

భస్మమైతే నన్ను చేశావుగాని
యీ జీవుణ్ణి ఏమైన చెయ్యగల వటరా ॥నారా॥



విష్ణువె దేవుడురా శ్రీ మహా-విష్ణువె దేవుడురా
కాదని ఎవడు వాదులాడినా - కళ్లుబోవు గదరా ॥విష్ణు॥

శివుడే దేవుడురా పార్వతి భవుడే దేవుడురా
చిల్లరదేవుళ్లను పూజించిన ఒళ్లు చిట్లు గదరా... ॥శివుడే॥

బూది బూసుకొని స్మశానమ్ములో
పొర్లువాడు మీ శివుడేరా

పంది రూపమున తుంగము మైలను
తిన్నవాడు మీ విష్ణువురా!

ముసలి ఎద్దుపై నెక్కి బిచ్చమూ
అడుగువాడు మీ శివుడేరా

బొల్లి గద్ద పైనెక్కి లక్ష్మికై
యిళ్లు దిరుగు మీ విష్ణువురా ॥శివుడే॥

గారడివాడిగ మెళ్లో పాములు
వేసుకొన్నదీ శివుడేరా

బడుగు పాముపై పక్క బరుచుకొని
పండుకొన్నది విష్ణువురా

విషము మ్రింగలే కబ్బబ్బోయని
మిటకరించినది శివుడేరా

వెర్రిమొర్రి నఅవతారములెత్తిన
నల్లవాడు మీ విష్ణువురా ॥విష్ణు॥

ఉత్తమ స్థాయిలో అతికినట్టుగా సరిపోవటం మనం చూడవచ్చు. ఈ పాటలు కొసరాజు వ్రాసిన జానపదాల్లో కూడా విలక్షణంగా కనపడతాయి.

5

మోహినీ భస్మాసుర తర్వాత బి.ఎ. సుబ్బారావు వేరే సినిమాలు నిర్మించినట్టుగా కనపడదు. ఈ సినిమా, దీనిముందు నిర్మించిన మైరావణ (1964) విజయవంతం కాకపోవడం కారణం కావచ్చు.

అయినా దర్శకుడిగా ఆయన తర్వాత రోజుల్లో చేసిన పెద్దక్కయ్య (1967), రైతుబిడ్డ (1971), సతీ అనసూయ (1971), రామ్ రహీం (1974), మొగుడా పెళ్లామా (1975), సతీసావిత్రి (1978) మొదలైన సినిమాల్లో కొసరాజు పాటలు మంచివే ఉన్నాయి.

ప్రభు దయానిధే దివ్యతేజా! ఓ నాగరాజా!
జయశుభ చరితా ఫణికుల జాతా!
మమ్ము బ్రోవవా! విశ్వహితా భయరహితా
వినవే మా మొరా ఓ నాగరాజా!

నాగులచవితికి మరువక నీకూ
పాలు పోయుదుము కాదా - పుట్టలో
పాలు పోయుదుము కాదా -
మధుర మధురమగు పాయసముల నై
వేద్యము నిత్తుము కాదా!
నీ పూజ సేయుదుము కాదా!
పాలను పోసే - పడతిని కానా
జజాలిని చూపవు న్యాయమేనా నీ కిది ధర్మమేనా
విషంగ్రక్క చూచేవా - నా పతి ప్రాణం తీసేవా
పసుపు కుంకుమ నిల్పి కాపాడవా
ఓ నాగదేవతా!

మహావిష్ణు సానువునే - శివుని మెడలోని హారమునే
భువిచేమోడ్పులందెదవే - ఇటుసేయంగ నీకగునే
యుగములెమారినా - జగములెమారినా
దైవముగా నిను ధ్యానింతుమూ
నిను పూజింతుమూ
దయలేదా! మామీదా! గుణభరితా
ఓ నాగదేవతా

ఇవన్నీ చూడటం సాధ్యపడదు గనుక సతీ అనసూయ లోని ఒక నాగపూజ పాట ప్రభూ దయానిధే దివ్యతేజా ఓ నాగరాజా... చూసి ఈ వ్యాసాన్ని ముగిద్దాం.

ఈ పాట కూడా కొసరాజు వ్రాసే ఇతర పాటలతో పోల్చి చూస్తే భిన్నంగా ఉండటం- ఇతర కవులు ఎవరు వ్రాశారన్నా నమ్మదగినట్టుగా ఉండటం- గమనించవచ్చు.

కొసరాజుతో పాతికేళ్లు పాటలు వ్రాయించుకోవడమే కాకుండా మంచి సాహిత్యానికి పెద్ద పీట వేసి ఆయనతో విభిన్నమైన పాటలు రాయించుకున్న ఉత్తమాభిరుచి గల దర్శక నిర్మాత బి.ఎ. సుబ్బారావు.

(సశేషం)

*Dear TANA Members,*

***Please visit http://matrimony.tana.org, for the new registrations. We encourage our single members to enroll and all others to share this information with their family and friends. We are excited and hoping this initiative leads to many success stories. TANA Matrimonial website not only allows our users to search for a future life partner but also offers a parenting network for families to interact with each other.***



UNDAVALLI
CONSTRUCTIONS

# PAY 10% NOW

# 0% INTEREST TILL POSSESSION

**668 LUXURY APARTMENTS**

~~2 Bhk~~, 3 Bhk, 4 Bhk & 4 Bhk Duplex from
1200 SFT – 4160 SFT LUXURY FLATS

APRERA APPROVED



## JUST A FEW MINUTES DRIVE FROM VIJAYAWADA AND AP SECRETARIAT

Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics / Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports






Design By CREATIVE ETHICS.COM +919032932953 (INDIA)

SRIVALLI
PRAVAS
*Your Heaven on Earth*

# LETS YOUR DREAMS COME TRUE

## on VJA - GNT National Highway at KAZA TOLL PLAZA

Bank Loans Available

+1 314 256 9132 (USA) 88 99 11 8888 (INDIA) sales@ucpl.io www.ucpl.io